తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
శుక్రవారం
20 ఫిబ్రవరి 2026
పేజీలు : 8
Follow :

# గెలుపు,ఓటములను సమానంగా స్వీకరించాలి

- ముగిసిన 8వ తెలంగాణ రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలు
- ముఖ్యఅతిథిగా హాజరై విజేతలకు బహుమతులు ప్రధానం చేసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**వేములవాడ(జనంసాక్షి):** ఆటలలో గెలుపు ఓటములు సహజం అని గెలిచిన ఓడిన క్రీడాకారులు సమానంగా తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. వేములవాడ పట్టణంలో గత నాలుగు రోజులుగా రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సౌజన్యంతో రాజన్న సిరిసిల్ల జిల్లా వాలీబాల్ అసోసియేషన్ వారు నిర్వహిస్తున్న 08 వ తెలంగాణ రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలు గురువారం ముగిసాయి. ఈ పోటీలలో బాలుర విభాగంలో మొదటి స్థానంలో ఖమ్మం, ద్వితీయ స్థానంలో రంగారెడ్డి, మూడవ స్థానంలో వరంగల్, నాలుగవ స్థానంలో ఆదిలాబాద్ జిల్లాలు,బాలికల విభాగంలో మొదటి స్థానంలో మహబూ బ్నగర్ ,ద్వితీయ స్థానంలో వరంగల్, మూడవ స్థానంలో నల్లగొండ, నాలుగవ స్థానంలో హైదరాబాద్ జిల్లాలు నిలువగా విజేతలకు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలు వేములవాడ పట్టణంలో నిర్వహిం చాడనీ అభినందనీయం అన్నారు. గతంలో జెడ్పీటీసీ ఎంపీపీ గా ఆలయ చైర్మన్ గా పనిచేసిన సమయంలో వాలీబాల్ పోటీలను నిర్వహించినట్లు విప్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోనీ క్రీడాకారులను వెలికి తీయడం కోసం సీఎం కప్ పేరిట ఆటల పోటీలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సీఎం కప్ లో సుమారు 45 కు పైగా క్రీడలను ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మేటి ఫుట్ బాల్ ఆటగాడు మెస్సి నీ హైద్రాబాద్ తీసుకొచ్చి స్వయాన ఫుట్ బాల్ ఆడి తనకు క్రీడల పట్ల ఉన్న మక్కువను చాటుకున్నారని అన్నారు. గంజాయి రహిత రాష్ట్రంగా తెలంగాణ మార్చడానికి ముఖ్యమంత్రి సంకల్పించారని అందుకే గంజాయిపై ఉక్కు పాదం మోపుతున్నారని అన్నారు. వేములవాడ ప్రాంతంలో క్రీడాకారులకు 5 ఎకరాల స్థలం కేటాయించడం జరిగిందని తెలిపారు. అలాగే గత ప్రభుత్వ హయాం లో అర్ధాంతరంగా ఆగిపోయిన స్టేడియం నిర్మాణం పూర్తి అవుతుందని పేర్కొన్నారు. విజయం సాధించిన క్రీడాకారులకు విప్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు,వైస్ చైర్మన్ నరాల శేఖర్, పట్టణ అధ్యక్షులు సంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, చొప్పదండి ప్రకాష్,మార్కెట్ కమిటీ చైర్మన్ రోనీడి రాజు, వైస్ చైర్మన్ కనికరపు రాకేష్,రాష్ట్ర వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు గజ్జెల రమేష్ బాబు, రాష్ట్ర కార్యదర్శి హనుమంత రెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గిన్నె లక్ష్మణ్,జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ కుమార్ , జిల్లా కార్యదర్శి రాందాస్ కౌన్సిలర్లు తదితరులు ఉన్నారు..



# చల్మెడ వ్యాఖ్యలు హాస్యాస్పదం..

- వేములవాడ అభివృద్ధి చూసి ఓర్వలేకే విమర్శలు..
- అమావాస్యకు పౌర్ణమికి వచ్చే చల్మెడకు అభివృద్ధి గురించి ఏం తెలుసు?
- మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు ధ్వజం

**వేములవాడ, ఫిబ్రవరి 19 (జనంసాక్షి):** చల్మెడ వ్యాఖ్యలు హాస్యాస్పదమని, వేములవాడ అభివృద్ధి చూసి ఓర్వలేకే చల్మెడ విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. వేములవాడ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు చేసిన వ్యాఖ్యలను వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్ తీవ్రంగా ఖండించారు. గురువారం పట్టణంలో వారు విలేకరులతో మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీకి చెందిన కొందరు కిందిస్థాయి నాయకులు రాసిచ్చిన కాగితాలను చూస్తూ చల్మెడ మాట్లాడిన తీరు హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. నియోజకవర్గ పరిస్థితులపై అవగాహన లేకుండా ఎవరో రాసిచ్చిన స్క్రిప్ట్ చదవడం చూసి జనాలు నవ్వుకుంటున్నారని వారు విమర్శించారు. అమావాస్యకు, పౌర్ణమికి చుట్టపుచూపుగా వచ్చే చల్మెడకు వేములవాడలో జరుగుతున్న అభివృద్ధి గురించి ఏం తెలుస్తుందని దుయ్యబట్టారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వేములవాడ ఏ విధంగా ఉండేది, ప్రస్తుతం ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ గెలిచిన తర్వాత పట్టణం ఎంతలా అభివృద్ధి చెందుతుందో ప్రజలు గమనిస్తున్నారని వారు గుర్తు చేశారు.?ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో నియోజకవర్గం అభివృద్ధి దిశగా దూసుకు పోతుంటే, ఓర్వలేకనే చల్మెడ ఇటువంటి అవాకులు చవాకులు పేలుతున్నారని ఆరోపించారు. తమ నాయకుడిని విమర్శిస్తే సహించేది లేదని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ నరాల శేఖర్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసే పార్టీలోకి వచ్చారని వారు వివరించారు. అనవసరపు విమర్శలు మాని అభివృద్ధికి సహకరించాలని వారు హితవు పలికారు. అసలు చల్మెడ మనస్సాక్షిగా చెప్పుకోవాలని, ఆయన బిఆర్ఎస్ పార్టీలో ఉంటానన్న నమ్మకం ఆయనలో ఉందా అని వారు సూటిగా ప్రశ్నించారు. రాజకీయం కోసం విమర్శలు చేయడం మానుకుని వాస్తవాలను గ్రహించాలని వారు సూచించారు. ఈ సమావేశంలో కౌన్సిలర్ తుమ్ మధు, తోటరాజు, కొక్కుల బాలు, అన్నారం శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బింగి మహేష్, పులి రాంబాబు, వస్తాద్ కృష్ణ, కట్కూరి శ్రీనివాస్, ముంజ ఉమేందర్, అరుణ్ తేజ చారి, నాగరాజు, సరిపెల్లి కార్తీక్, తదితరులు ఉన్నారు

# చత్రపతి శివాజీ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలి

## అయ్యోరుపల్లిలో ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి ఉత్సవాలు



**వేములవాడ (జనంసాక్షి):** వేములవాడ మున్సిపల్ పరిధిలోని 3 వ వార్డు అయ్యోర్ పల్లి గ్రామంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను గురువారం గ్రామస్తులు, యువకులు ఘణంగా నిర్వహించారు. ఈ జయంతి వేడుకలకు ప్రభుత్వ విప్, వేముల వాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత దేశ ఉనికిని, హైందవ ధర్మాన్ని ప్రపంచవ్యాప్తంగా చాటిచెప్పిన ధీశాలి ఛత్రపతి శివాజీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పుల్కం రాజు, వైస్ చైర్మన్ నరాల శేఖర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, కౌన్సిలర్లు గుడిసె సంతోష కర్ణాకర్, తూము మధు, కొక్కుల బాలకృష్ణ, అన్నారపు శ్రీనివాస్,కాంగ్రెస్ నాయకులు వడిజే మల్లయ్య, ప్రకాష్, రాజేష్,నాగరాజ్, గ్రామస్తులు వడిజే తిరుపతి, కతుబండ లింగయ్య, మల్లయ్య, హనుమయ్య,రాజు, నాగరాజు, నవీన్, శివ, శ్రీనివాస్, రాజు, మల్లేశం, శంకరయ్య, రాములు, మొండయ్య, రాజు, శ్రీనివాస్, భీమ్రావు, తిరుపతి, శేఖర్, శంకరయ్య, రమేష్, అశోక్, రాజయ్య, తదితరులు ఉన్నారు.

# మాట ఇవ్వడమే కాదు.. ఇచ్చిన మాటను నిలబెట్టకుంటా

- 21వ వార్డులో ఎవరికి ఏ కష్టం వచ్చినా అందుబాటులో ఉంటా
- ప్రజా సంక్షేమమే తన లక్ష్యం-యువ కౌన్సిలర్ పంజాల మనోజ్ గౌడ్



**హుజూరాబాద్,ఫిబ్రవరి 19 (జనంసాక్షి ) :** మున్సిపల్ ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం వార్డులోని ఆడబిడ్డ వివాహానికి రూ.10,116లు కానుకను అందించి మాట ఇవ్వడం కాదు..ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటానని 21వ వార్డు బీజేపీ యువ కౌన్సిలర్ పంజాల మనోజ్ తన వాగ్ధానాన్ని నిలబెట్టుకొని వార్డు ప్రజలకు నమ్మకాన్ని కల్పించాడు. హుజురాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో 21వ వార్డు నుంచి పోటీ చేసిన బీజేపీ అభ్యర్థి పంజాల మనోజ్ ఎన్నికల్లో భాగంగా ఇచ్చిన హామీ మేరకు అ వార్డుకు సంబంధించిన ఆడబిడ్డ పెళ్లికి గురువారం రూ.10,116 లు కానుకగా అందించారు. 21వ వార్డు ప్రజల కోసం తన వంతుగా సేవ చేయాలనే ఆలోచనతో పంజాల మనోజ్ 9వాగ్దానాలతో ప్రజల ముందుకు వెళ్లారు. వార్డు ప్రజల సంక్షేమం అభివృద్ధితో పాటు వార్డులోని సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని పంజాల మనోజ్ అన్నారు. తన హామీలు వార్డు ప్రజలను ఈ ఎన్నికల్లో ఆకట్టుకున్నాయి. కౌన్సిలర్?గా పంజాల మనోజ్ నేటికీ ప్రమాణ స్వీకారం చేయకపోయినా ఇచ్చిన హామీ మేరకు వాగ్దానాన్ని అమలు చేయడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా పంజాల మనోజ్ మాట్లాడుతూ...వార్డు ప్రజలు తనపై విశ్వాసం నమ్మకం ఉంచి గొప్ప విజయాన్ని చేకూర్చారన్నారు. ప్రజలు ఇచ్చిన ఈ విజయం మరిచిపోలేనిదని, వారి రుణం తీర్చుకోలేనిదన్నారు. వార్డు ప్రజలకు ఇచ్చిన హామీలతో పాటు వార్డు సమగ్రాభివృద్ధి లక్ష్యంగా ధ్యేయంగా నిరంతరం పనిచేస్తానని పంజాల మనోజ్ హామీ ఇచ్చారు.

## ఇంటర్మీడియట్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 19 (జనం సాక్షి)**ఇంటర్మీడియట్ పబ్లిక్ ఎగ్జామినేషన్స్, మార్చ్- 2026 సంబంధించి సి ఎస్ డి ఓ సమావేశం ఐడిఓసి,కలెక్టరేట్, కామారెడ్డిలో జరిగింది.ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ వి. విక్టర్, పద్మ, డిప్యూటీ సెక్రటరీ, బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్, హైదరాబాద్ పాల్గొన్నారు.అలాగే ఈ సమావేశాన్ని ఉద్దేశించి వచ్చిన సి ఎస్ డి ఓ లకు, కస్టోడియన్స్ కు విధి విధానాలను అనుసరించి పరీక్షల నిర్వహణ చేయాలని సూచి ంచారు. పరీక్షలు పకడ్బందీగా నిర్వహించడానికి ప్రతి పరీక్ష కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని, పరీక్షలు జరిగే సమయంలో అన్ని జిరాక్స్ సెంటర్లు మూసివే యనున్నట్లు సమావేశంలో తెలియజేయడం జరిగింది. ఈ పరీక్షలకు మొదటి సంవత్సరం విద్యార్థులు 9013, రెండవ సంవత్సరం విద్యార్థులు 8940 హాజరుకానున్నట్లు తెలిపారు.ఈ సమావేశం లో షేక్ సలాం, జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శివాజీ ఆదర్శంతో యువత ముందుకు సాగాలి



**ముత్తారం ఫిబ్రవరి 19(జనంసాక్షి)**ఛత్రపతి శివాజీని ఆదర్శంగా తీసుకొని యువత ముందుకు సాగాలని ముత్తారం మండల వైద్యాధికారి డాక్టర్ అమరేందర్ రావు అన్నారు. ఛత్రపతి శివాజీ 396 జయంతి సందర్భంగా గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ హాస్పిటల్ ఆవరణలో భజరంగ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరంలో ఆయన పాల్గొని ఛత్రపతి శివాజీ చిత్రపటానికి పూలమాలవేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో 30 మంది యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు.పెద్దలు మాట్లాడుతూ హిందూ ధర్మ పరిరక్షణకు శివాజీ మహారాజ్ చేసిన సేవలు ఎనలేనివని తన రాజ్యంలోని ఆడవాళ్ల అందరిని మరియు తన శత్రురాజ్య స్త్రీలను తన తోబుట్టువులుగా భావించి పసుపు, కుంకుమ, చీరలు ఇచ్చేవారని అలాంటి ధీరుడు భరతఖండంలో జన్మించడం మన అదృష్టంగా భావించాలని అన్నారు. దేశంలో అత్యధిక విగ్రహాలు కలిగిన మహారాజు శివాజీ ఒక్కరేనని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బజరంగ్దళ్ సభ్యులు కోటగిరి అంజి ప్రసాద్,అనంతుల రజనీకాంత్,ఉప్పుల అనిల్ తేజ, యువత శ్రీకాంత్,దేవేందర్,శ్రీధర్, హరీష్ రావు,అలువోజు రాకేష్, పెద్దలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి రెండు లక్షల ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే

### ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన కుటుంబ సభ్యులు



**జనం సాక్షి రాయికల్:**రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామానికి చెందిన మల్యాల బాలయ్య యాదవ్ చెట్టు పై నుండి ప్రమాదవశాత్తు జారీ పడిపోగా మెదడు మరియు వెన్నుపూసకు బలమైన గాయం కాగా చికిత్స చేసుకొనే ఆర్థిక స్తోమత లేక స్థానిక నాయకులు మాజీ కో ఆప్షన్ మెంబర్ యం.ఏ. మోహీద్ నాయకులు అజిత్ రావు విషయాన్నీ ఎమ్మెల్యే సంజయ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే మెరుగైన చికిత్స నిమిత్తం సీఎం సహాయ నిధి ద్వారా నిమ్స్ ఆసుపత్రిలో రెండు లక్షల రూపాయల ఎల్ఓసి బాలయ్య కుటుంబానికి గురువారం రోజున ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..పేదల సంక్షేమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతో పాటుపడుతున్నారని తెలిపారు. ఈ సందర్భంగా బాలయ్య కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మోహీద్, అజిత్ రావు, స్పందన సాగర్ రావు, దొబ్బల వేణు,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు



**జనం సాక్షి రాయికల్ :**మహారాష్ట్ర గర్వకారణమైన మహావీరుడు హైందవ స్వరాజ్య స్థాపకుడు ఛత్రపతి శివాజీ 396 వ జయంతినీ గురువారం రోజున సంఘమిత్ర యూత్ ఆధ్వర్యంలో రాయికల్ పట్టణంలో ఘనంగా శివాజీ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమము ముఖ్య అతిథులు నూతన రాయికల్ మున్సిపల్ చైర్మన్ కటకం రవీందర్ వైస్ చైర్మన్ తరగ తరక సౌజన్య శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ... శివాజీ మహారాజ్ ధైర్యం, దూరదృష్టి పరిపాలన నైపుణ్యంలో భారత చరిత్రలో చిరస్మరణీయ స్థానం సంపాదించారని శివాజీ చూపిన మార్గం కేవలం చరిత్రకే పరిమితం కాకుండా ఆయన ఆదర్శాలను మన జీవితాల్లో అమలు చేస్తే సమాజం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘమిత్ర యూత్ రాయికల్ అధ్యక్షుడు జిల్లాల సుధాకర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి జిల్లాల సూర్యం రెడ్డి కోశాధికారి పాలదుగు అనిల్ రెడ్డి, శివాజీ రైతు గోనె రెడ్డి సంఘం అధ్యక్షుడు కుంభాల శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి జిల్లాల పెద్ద మల్లారెడ్డి ,కోశాధికారి కోశాధికారి కడపటి రాజేందర్ రెడ్డి, ఎద్దండి భూమారెడ్డి, పడిగల రవీందర్రెడ్డి,ఎద్దండి లింగారెడ్డి, కొయ్యడి మహిపాల్ రెడ్డి, దమ్మ గంగారెడ్డి, జిల్లాల రాజారెడ్డి, బోడుగా మోహన్ రెడ్డి లు సంఘమిత్ర యూత్ మరియు శివాజీ రెడ్డి సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ లో విద్యకు 20 శాతం కేటాయించాలి-అనిల్ కుమార్




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 19 (జనం సాక్షి)** కామారెడ్డి కేంద్రంలోని టిపిటిఎఫ్ కార్యాలయంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశానకు ముఖ్యఅతిథి గా హాజరైన విద్యాపరిరక్షణ కమిటీ రాష్ట్ర నాయకులు టీపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చకినాల అనిల్ కుమార్ మాట్లాడుతూ నూతన జాతీయ విద్యావిధానం రద్దుకొరకు, రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ లో విద్యకు 20శాతం బడ్జెట్ కెటాయించాలని డిమాండ్ చేస్తూ, పాఠశాలల మూసివేత నిలుపదలకొరకు ,యూనివర్సిటీల స్వయంప్ర తిపత్తిని కాపాడుకొనుటకు ఉద్యమించాలని కోరారు. విద్యాపరిరక్షణ కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి దేవులా మాట్లాడుతూ ఉపాధ్యాయుల రేషనలైజేషన్ విధానాన్ని ఖండిస్తున్నమ్మన్నారు. టీపీటీఎఫ్ విద్యా పరిరక్షణ కమిటీ జిల్లా అధ్యక్షులు చింతల లింగం మాట్లాడుతూ జిల్లాలో మూతబడిన బడులను రీఓపెన్ చేయుటకు కార్యాచరణ రూపొందించుకొని ముందుకు పోవాలని, ఉద్యమాల్లో ప్రజలను మమేకం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు కే శ్రీనివాస్, టి పి టి ఎఫ్ సీనియర్ నాయకులు టి హనుమన్లు, డి టి ఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ విజయరామరాజు, ఏపీపీఎస్ సీనియర్ నాయకులు వేణుగోపాల్, డిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ సీ ప్రభాకర్, విశ్రాంత ఉపాధ్యాయులు జి. కిషన్ గౌడ్, కె. రాంచంద్రం, ఎస్. అంజయ్య, ఇ. గంగా ప్రసాద్, విద్యార్థి సంఘాల నాయకుడు బి విట్టల్, టిపిటిఎఫ్ జిల్లా కార్యదర్శి లక్ష్మి, సునీల్,కామారెడ్డి మండల ప్రధాన కార్యదర్శి రాజకుమార్, శ్యామ్, తదితరులు పాల్గొన్నారు.

## నూతన మున్సిపల్ చైర్ పర్సన్‌కు

### వాటర్ వర్క్స్ విభాగంలో ఘనసన్మానం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 19 (జనం సాక్షి)**నూతనంగా ఎన్నికైన చైర్పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ కామారెడ్డి వాటర్ వర్క్స్ విభాగంలో గురువారం ఘనంగా సన్మానించిన మున్సిపల్ సిఐటియు నాయకులు. ఈ సందర్భంగా టపాకాయలు కాల్చి స్వాగతం పలికారు. శాలువాతో సన్మానించారు. ఇట్టి కార్యక్రమంలో చైర్ పర్సన్ మాట్లాడుతూ కామారెడ్డి పురపాలక సంఘం కామారెడ్డి లో ఉన్న రాబోయే వేసవికాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజలకు ఎలాంటి ఆసౌకర్యాలు కల్పించకూడదని ప్రజలకు నీటి సరఫరా క్రమం తప్పకుండా కొనసాగించాలని సంబధిత అధికారులకు సూచించారు. అనంతరం వాటర్ వర్క్స్ విభాగం కార్మికులు పరిచయం చేసుకున్నారు. కార్యక్రమాలు కార్యక్రమంలో డి ఈ హనుమంతరావు, మరియు ఏఈ వేణు ప్రసాద్,ఈ కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ యూనియన్ సిఐటియు నాయకులు జిల్లా అధ్యక్షులు రాజనర్సు, ఉపాధ్యక్షులు కాత్రియాల ప్రభు,వాటర్ వర్క్స్ అధ్యక్షులు ఆయాజ్ బేగ్, కార్యదర్శి ప్రభాకర్, ఉపాధ్యక్షులు ఏ రాజు, సాయిలు,కోశాధికారి ఎస్ నాగరాజు, సహాయ కార్యదర్శి ఎం కృష్ణ, నర్సింలు, కార్యవర్గ సభ్యులు టి రాజు, మహబూబ్ సలీం, లింగం, భాస్కర్, కృష్ణ, శ్రీనివాస్, శ్రీకాంత్, ఎల్ శంకర్, ఇట్టి కార్యక్రమంలో సుమారు 140 మంది పాల్గొన్నారు.ఇట్లుకే రాజనర్సు మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కామారెడ్డి

## బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 19 (జనం సాక్షి)** భారతీయ జనతా పార్టీ కామారెడ్డి పట్టణ శాఖ ఆధ్వర్యంలో భారత జాతి వీరత్వానికి ప్రతీక, భారత జాతి సగర్వంగా చెప్పుకునే ధీరుడు, యువతరానికి తరతరాలకు పౌరుషాగ్నిని రగిలించే దిక్సూచి ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని ఇంటర్నేషనల్ వద్ద ఉన్న శివాజీ మహారాజ్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించిన కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయన యువతరానికి అందించిన గొప్ప ఖ్యాతి గురించి ప్రసంగించారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో బిజెపి శ్రేణులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఎల్ఓసి అందజేత

**ముత్తారం ఫిబ్రవరి 19(జనంసాక్షి)**ముత్తారం మండలం ఇప్పల పల్లి గ్రామానికి చెందిన బుద్రపు కనుకయ్య ఇటీవలే అనారోగ్యంతో బాధపడుతూ నిమ్స్ ఆసుపత్రి లో చేరారు.చికిత్స అవసరాల కోసంసహాయం కావాలని తెలంగాణ ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబుకు విన్నవించడంతో వారు స్పందించి ముఖ్యమంత్రి సహాయ నిధి ఎల్ ఓ సి ద్వారా రూ.1,50,000/- చెక్కును మంత్రి వ్యతిగత సహచరుడి చేతుల మీదిగా బాధిత కుటుంబ సభ్యులకు గురువారం అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు కి బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినారు.

# 41వ డివిజన్ కార్పొరేటర్ సూర్యని సన్మానించిన ఏఐటీయూసీ



యైటింక్లయిన్ కాలనీ ఫిబ్రవరి 19 (జనంసాక్షి) : ఆర్జీ–2 ఏఐటీయూసీ కామ్రేడ్ కత్తుల కొమురయ్య భవన్లో మార్కాపురం సూర్య 41వ డివిజన్ కార్పొరేటర్గా ఎన్నికైన సందర్భంగా కమాన్పూర్ మండల భారత కమ్యూనిస్టు పార్టీ మండల కార్యదర్శి కందుకూరి రాజరత్నయ్య అధ్యక్షతన సూర్యను పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో పెద్దపెల్లి జిల్లా సీపీఐ పార్టీ కార్యదర్శి తాండ్ర సదానందం పాల్గొని మాట్లాడారు. చిన్న వయసులో గెలిచిన సూర్యకు భారత కమ్యూనిస్టు పార్టీ తరపున అభినందనలు తెలిపారు. భారత కమ్యూనిస్టు పార్టీని బలోపేతం చేయడానికి ప్రజలు ఇచ్చిన తీర్పును అభినందిస్తున్నామన్నారు. డివిజన్లో ఉన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తాడని ఆశాభావం వ్యక్తం చేశారు. భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గౌతమ్ గోవర్ధన్ మాట్లాడుతూ సూర్య తండ్రి బాటలో నడుస్తూ తండ్రికి తగ్గ తనయుడు అనిపించుకున్నాడని, సిపిఐ తిరుపతి కుమారుడే సూర్య అని అన్నారు. తిరుపతి కూడా 1998లో మొదటిసారి మున్సిపల్ ఎన్నికలలో కౌన్సిలర్గా గెలిచాడని గుర్తు చేశారు. 41వ డివిజన్లో గెలిచి ప్రజలకు ఎంతో రుణపడి ఉండాలన్నారు. అనంతరం కార్పొరేటర్ సూర్య మాట్లాడుతూ నన్ను గెలిపించిన 41వ డివిజన్ ప్రజలకు ఎల్లకాలం రుణపడి ఉంటానని, అదేవిధంగా నన్ను సన్మానించిన నాయకులకులందరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ కేంద్ర వైస్ ప్రెసిడెంట్ లక్కెట్టి ప్రకాష్, ఆర్జీ–2 బ్రాంచ్ కార్యదర్శి జిగురు రవీందర్. బుర్ర తిరుపతి, కొండ్ర సత్యనారాయణ, ఇల్లుటూరి పుల్లయ్య, మామిడి మహేందర్, టి. రాజసాగర్, చిట్టెంపల్లి మహేందర్, కుమారస్వామి, బొంత రాజు, తాళ్లపల్లి నారాయణ, జాడి అంజనేయులు, ఎజ్జ రాజయ్య, కదారి లింగయ్య వెంకటేష్, ఎల్. నర్మదా తదితరులు పాల్గొన్నారు.

# బహుజన పాలకుడు శివాజీ 396వ జయంతి



గోదావరిఖని, జనంసాక్షి : ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బహుజన పాలకుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ 396వ జయంతి ఘనంగా నిర్వహించారు .గురువారం గోదావరిఖని పట్టణంలోని తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ భవన్లో జరిగిన శివాజీ జయంతోత్సవ కార్యక్రమంలో భవన నిర్మాణ కమిటీ చారిట బుల్ ట్రస్ట్ చైర్మన్,నాతరి రాయమల్లు, ఆల్ ఇండియా అంబే ద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు, రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస రాజేష్లో శివాజీ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళు లర్పించారు, మొగల్ చక్రవర్తులతో పోరాటం చేసి బహుజన రాజ్యాన్ని స్థాపించిన గొప్ప మహోన్నతుడు శివాజీ మహారాజ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస రాజేష్, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు, కవ్వంపల్లి సతీష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఇరుగురాలకిష్టయ్య, జిల్లా కో కన్వీనర్లు, ఆకునూరి బాల అంకుష్, గద్దల శశిభూషణ్, ఇంటి బిల్లి రవీందర్కుమార్, సింగరేణి ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు బొచ్చు శంకర్, జిల్లా నాయకులు, బూడిద సమ్మయ్య మేకల సురేష్, కాశిపాక రాజమౌళి,బాదే వెంకటేశం, పుల్లూరి మహేందర్, కనకం గణేష్, డ్యాన్స్ మాస్టర్ దేవా తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న కాంగ్రెస్

- బాల్క సుమన్ను వెంటనే విడుదల చేయాలి
- రాజ్యాంగాన్ని పట్టుకుని తిరుగుతున్న రాహులుకు తెలియదా
- ఘాటుగా స్పందించిన బీఆర్ఎస్ నాయకులు కౌశిక హరి



గోదావరిఖని, జనంసాక్షి : ప్రజాస్వామ్యాన్ని కాంగ్రెస్ పార్టీ అపహాస్యం చేస్తుందని బీఆర్ఎస్ నాయకులు కౌశిక హరి అన్నారు.గోదావరిఖని ప్రెస్క్లబ్లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హరి మాట్లాడారు. మంచిర్యాల జిల్లా క్యాతన్పల్లిలో జరిగిన సంఘటన దురదృష్టకరమన్నారు.మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యేను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగాన్ని పట్టుకుని తిరుగుతున్న రాహుల్గాంధీకి ఇక్కడ జరుగుతున్న విషయాలు తెలియవ అని పేర్కొన్నారు. కార్పొరేషన్ ..మున్సిపల్ ఎన్నికలు అప్రజాసామ్య బద్దంగా జరిగాయన్నారు.వీటిపై ఎలక్షన్ కమిషన్ నోరుమెదపకపోవడం విడ్డూరంగా ఉందన్నారు .క్యాతన్ పల్లిలో బీఆర్ఎస్కు పూర్తి మెజారిటీ ఉన్నప్పటికి మంత్రి వివేక్ వెంకటస్వామి ప్రజాస్వామ్యాన్ని ఖునిచేశారన్నారు.ఈ నేపథ్యంలో అక్కడ గొడవలు జరిగాయన్నారు.ఈ గొడవలకు పూర్తిస్థాయి బాధ్యత పోలీసులు తీసుకోవాలని సూచించారు.అలా కాకుండా సుమన్పై అనేక కేసులు పెట్టి జైలుకు పంపడం సిగ్గుచేటన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్కు అధికారం ఉందని ఇష్టం వచ్చినట్టు వ్యవహరించిందన్నారు.అన్ని వ్యవస్థలను కాంగ్రెస్ నిర్వీర్యం చేసిందని కౌశిక హరి ఆరోపించారు.ఇది ఎంతమాత్రం సహేతుకం కాదన్నారు. రామగుండం కార్పొరేషన్కు జరిగిన ఎన్నికలు అనేక అనుమానాలకు తావిస్తోందన్నారు. గెలువాల్సిన అభ్యర్థులు ఓడిపోవడం అనేక అనుమానాలకు తావిస్తోందన్నారు.ఈ ఎన్నికల్లో డబ్బు ఏరులైపారిందన్నారు.కాంగ్రెస్ అనేక అవకతవకలకు పాల్పడిందన్నారు.కాంగ్రెస్ పార్టీకి పోలీసుల అండదండలు పుష్కలంగా ఉన్నాయని హరి ఆరోపించారు. బీఆర్ఎస్ అభ్యర్థి బొడ్డు రవీందర్ ఇంటికి సీపీ ఇంద్రాసేనారెడ్డి వెళ్లి ఆయన కుటుంబ సభ్యులను దర్పాషలాడారన్నారు.ఇది సరైన పద్దతికాదన్నారు.కాంగ్రెస్ చెప్పిన మాటలకు సీపి ఆయన ఇంటికి వెళ్లడం హాస్యాస్పదమన్నారు. పోలీసు వ్యవస్థను కాంగ్రెస్ పార్టీ పాశుపదార్థంలా వాడుకుంటున్నదని కౌశిక హరి పేర్కొన్నారు.ఇది ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టులాంటిదన్నారు.విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు నడిపెల్లి మురళీధర్రావు, పర్లపల్లి రవి, కార్పొరేటర్ మేకల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# 'ఖని'లో హిందూ సామ్రాజ్య దినోత్సవం



గోదావరిఖని, జనంసాక్షి : హిందూ సామ్రాజ్య దినోత్సవం సందర్భంగా ఛత్రపతి శివాజీ విగ్రహానికి బిజెపి ఆధ్వర్యంలో పూలమాలలతో ఘనంగా జయంతోత్సవం గురువారం నిర్వహించారు.బిజెపి రాష్ట్ర నాయకులు క్యాతం వెంకటరమణ ఆధ్వర్యంలో గోదావరిఖనిలోని మంచిర్యాల రోడ్లోని ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి బిజెపి నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా క్యాతం వెంకటరమణ మాట్లాడుతూ వారు జన్మించి నేటికీ 396 సంవత్సరాలు కావస్తుందని 1630 ఫిబ్రవరి 19వ తేదీన జన్మించిన శివాజీ చిన్ననాటి నుండే దేశభక్తి, హిందూ దర్మం పట్ల ఆచంచలమైన విశ్వాసం ,పెద్దలపట్ల గౌరవంతో పాటు తనతల్లి జిజియా బాయ్ ద్వారా రామాయణం, మహాభారత కథలను అవపోసాన పట్టరాని..ఆకాలంలో భారత దేశాన్ని పరిపాలిస్తున్న మొగులుల అరాచకాలకు ఎదురు నిలిచి పోరాడి మరాఠ సామ్రాజ్యంను దక్షణ భారతమంతా విస్తరించి హిందూ సామ్రా రాజ్యానికి పునాదులు వేశారని అన్నారు.ఈ కార్యక్రమంలో క్యాతం వెంకటరమణ,తడగొండ నరసయ్య, జనగామ సాగర్, బియ్యాల మహేందర్, తదితరులు ఉన్నారు.

# రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికైన విద్యార్థులు

## అభినందించిన కళాశాల చైర్మన్ ఆకుల శ్రీనివాస్



గోదావరిఖని, జనంసాక్షి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడా పోటీలు సుల్తానాబాద్ క్రీడా మైదానంలో ఉత్సాహంగా జరుగుతున్నాయి. ఇటీవల మండల స్థాయి పోటీలలో ఎంపికైన క్రీడాకారులను జిల్లా స్థాయిలో నిర్వహించిన ఎంపిక పోటీలలో పలువురు క్రీడాకారులు ఎంపికయ్యారు. దీనిలో భాగంగా గోదావరిఖని శ్రీకాకతీయ జూనియర్ కాలేజీ (అడ్డగుంటపల్లి)కి చెందిన ఇంటర్ ప్రథమ సంవత్సరం విద్యార్థులు సిహెచ్ ప్రణీత్, రక్షానంద్ కబడ్డీ పోటీలలో రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. కాగా ఈనెల 20 నుంచి 23 వరకు హైదరాబాద్లో జరిగే రాష్ట్రస్థాయి క్రీడలలో ఈ విద్యార్థులు పాల్గొననున్నారు.ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కాలేజ్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, ప్రిన్సిపల్ ఇప్పలపల్లి ఉపేందర్, బొయిని తిరుపతియాదవ్, రాజు, అధ్యాపకులు క్రీడాకారులను అభినందించారు.

# సింగరేణి సీఎండీ బుద్ధప్రకాశ్ను కలిసిన జనక్ప్రసాద్



గోదావరిఖని, జనంసాక్షి : హైదరాబాద్లోని సింగరేణి భవన్లో సింగరేణి నూతన సీఎండీ జ్యోతి బుద్ధప్రకాష్ను తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్, ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్ప్రసాద్ మర్యాదపూర్వకంగా బుధవారం కలిశారు.ఈ సందర్భంగా సింగరేణి ప్రస్తుత పరిస్థితులు, భవిష్యత్ అభివృద్ధి దిశ, కార్మికుల సంక్షేమం,సంస్థ పురోగతిపై సవివరంగా చర్చించారు.జనక్ప్రసాద్ వెంట ఐఎన్టీయూసీ సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్లు నరసింహారెడ్డి,త్యాగరాజన్, జనరల్ సెక్రటరీ వికాస్కుమార్యాదవ్ ఉన్నారు.

# సాహసానికి మారు పేరు ఛత్రపతి శివాజీ

## నగర మేయర్ మహంకాళి స్వామి

గోదావరిఖని, జనంసాక్షి : సాహసానికి మారు పేరు ఛత్రపతి శివాజీ అని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి కొనియాడారు. ఛత్రపతి శివాజీ జయంతి పురస్కరించుకొని గురువారం జిఎం కార్యాలయం వద్ద గల ఆయన విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ మొఘల్ సామ్రాజ్యాన్ని ఎదిరించి దేశంలో మరాఠా సామ్రాజ్యాన్ని నెలకొల్పిన యోధుడు ఛత్రపతి శివాజీ అని అన్నారు.ఆయన అవలంభించిన ధర్మ నిరతి, సర్వమత సమ భావన ఆయన చూపిన బావి తరతరాలకు స్ఫూర్తి దాయకమని అన్నారు.కార్పొరేటర్లు ముస్తఫా, గట్ల రమేష్, దాసరి సాంబమూర్తి, కొలని కవిత,చిదురాల నాగరాజు,కౌటం సతీష్,నాయకులు వేగోళపు శ్రీనివాస్,ఆరే కుల సంఘం నాయకులు సమ్మారావు, ఇతర ప్రతినిధులతో పాటు మీనేష్ తదితరులు పాల్గొన్నారు.



## శాలపల్లెలో చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహం ఆవిష్కరణ



**మంథని, ( జనంసాక్షి):** పెద్దపల్లి జిల్లా సిద్దిపల్లె గ్రామపంచాయతీ లోని శాలపల్లె ఎంట్రీ వద్ద హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చత్రపతి శివాజీ విగ్రహాన్ని గురువారం చత్రపతి శివాజీ జయంతి సందర్భంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బంగారం కళ్యాణి మహేష్, ఉపసర్పంచ్ కొత్తపల్లి సతీష్, మాజీ సర్పంచ్ తాటికొండ శంకర్, గడ్డం శ్రీనివాస్, చిప్ప రాజ్ కుమార్ , బిల్లా వెంకటేష్, యూత్ సభ్యులు బిల్లా హరీష్, తాటికొండ హరీష్,కుందారపు మహేష్, మాటేటి అనిల్, చిప్పు అంజి, మాటేటి కుమార్ స్వామి, తాటికొండ సందీప్, తాటికొండ ప్రశాంత్, మాటేటి రాజ్ కుమార్, తౌటపు సాయి, మోర ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కమాన్ పూర్‌లో ఘనంగా శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు



**మంథని, ( జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కమాన్‌పూర్ మండల కేంద్రంలోని గవర్నమెంట్ హాస్పిటల్ ప్రాంగణంలో మహానేత చత్రపతి శివాజీ మహారాజ్ 395వ జయంతి వేడుకలను ఛత్రపతి శివాజీ యువసేన అధ్యక్షుడు మల్యాల శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్ హాజరై మహానేత చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. అనంతరం కమాన్ పూర్ గ్రామ పంచాయతీ లో పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికులకు సన్మానం చేసి నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో మాజీ చైర్మన్ ఇనగంటి భాస్కర్ రావు, చత్రపతి శివాజీ యువసేన వ్యవస్థాపకులు జంగపల్లి శ్రీనివాస్, సిద్దిపల్లె, గుండారం గ్రామ సర్పంచ్ లు బంగారు కళ్యాణి మహేష్, జంగిల్ పోచారం, ఉప సర్పంచ్ లు రఫిక్ సోహెల్, కొత్తపల్లి సతీష్, వార్డు సభ్యులు, మాజీ ప్రజా ప్రతినిధులు, పలు పార్టీల నాయకులు, యువసేన సభ్యులు, యువకులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కోతుల నివారణ చర్యలు చేపట్టిన మంథని మున్సిపల్ నూతన పాలకవర్గం



**మంథని, ( జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా మంథని మున్సిపాలిటీ పరిధిలో కోతుల వలన ప్రజలకు తలెత్తుతున్న సమస్యలను దృష్టిలో ఉంచుకొని మంథని మున్సిపల్ నూతన పాలకవర్గం కోతుల నివారణ చర్యలు చేపట్టారు. కోతులను పట్టించి అడవి లోకి తీసుకెళ్లి విడిచి పెట్టేలా చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమును మున్సిపల్ చైర్మన్ వొడ్నాల శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, 12వ వార్డు కౌన్సిలర్ వేముల లక్ష్మి,13వవార్డు కౌన్సిలర్ మున్సిపల్‌కమిషనర్ మనోహర్‌తోకలిసి పర్యవేక్షించారు.

## కోతుల నివారణ కోసం ఎలుగు బంటి గా మారిన వార్డు సభ్యురాలి భర్త



**మల్లాపూర్, ఫిబ్రవరి19 (జనంసాక్షి)** మండల కేంద్రం లో ఇటీవలే 14 వ వార్డు సభ్యురాలుగా ఎన్నిక కాబడిన ఏనుగు లక్ష్మి అనే మహిళ వినూత్నం గా కోతుల నివారణ కోసం ఒక ఉపాయం ఆలోచించింది. తన వార్డులో కోతుల బెడదను తగ్గించేందుకు తన భర్త సామాజిక కార్యకర్త అయిన ఏనుగు వెంకట్ రెడ్డి చే ఎలుగుబంటి వేషం వేయించి కోతులు పారిపోయేలా చేసింది. ఆ వేషం చూసి ఆ వార్డు ప్రజలు ఆనందం వ్యక్తం చేసారు.ఈ సందర్భంగా ఏనుగు వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. గత రెండు మూడేళ్లుగా తమ గ్రామంలో కోతుల బెడద ఎక్కువైందని అన్నాడు. మా వార్డులో కోతులు కొంతమంది పై దాడి చేసిన సంఘటనలు జరిగాయని ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని గ్రామానికి ఈ బెడద తప్పించేందుకు ఈ ఆలోచన చేసామని, ప్రభుత్వం కూడా అన్ని గ్రామాల్లో కోతుల బెడదను తప్పించాలని విజ్ఞప్తి చేశాడు.ఈ ఎలుగు బంటి ప్రయత్నం బాగుంది అని పలువురు ఈ దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా చత్రపతి శివాజీ మహారాజ్ 396వ జయంతి వేడుకలు

### ఆరే కుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు ఇంగిలే రామారావు



**జమ్మికుంట, ఫిబ్రవరి 19 (జనం సాక్షి):**శ్రీ చత్రపతి శివాజీ 396 వ జయంతిని పురస్కరించుకొని గురువారం జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డు మారుతి నగర్ కాలనీ వద్ద గల శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి ఆరే సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు ఇంగిలే రామారావు ఆధ్వర్యంలో ఆరె కులస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని టెంకాయ కొట్టి, పూలమాలవేసి, కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆరే సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు ఇంగిలే రామారావు మాట్లాడుతూ భరతమాత ముద్దుబిడ్డ 390కి పైగా యుద్ధాలు చేసి ప్రతి ఒక్క యుద్ధంలో గెలుపు తప్ప ఓటమి ఎరుగని మహాయోధుడు అని కొనియాడారు.రాష్ట్ర ప్రభుత్వం చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించాలని వారు కోరారు. అనంతరం ర్యాలీగా వచ్చిన పసునూటి శివ ముఖ్య అతిధిగా వచ్చిన మున్సిపాలిటీ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్), కౌన్సిలర్ కొలకాని రాజకుమారి- రాజు, కొలుగూరి సురేష్ కుడితాడి తిరుపతి చత్రపతి యొక్క యుద్ధ నైపుణ్యాన్ని తన పరాక్రమాన్ని తెలియజేస్తూ వారి అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని తెలిపారు. దేశ అభివృద్ధి కొరకు పాటుపడిన చత్రపతి శివాజీని ఆదర్శంగా తీసుకొని ప్రాంత అభివృద్ధి కొరకు ప్రతి ఒక్కరు పాటుపడాలని, మొట్టమొదటిసారిగా హిందూ సామ్రాజ్య స్థాపకుని యాత్రలో పాల్గొనడం ఎంతో ఆనందదాయకంగా ఉందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో రమేష్,సలీం శ్రీకాంత్,తిరుపతి,వెంకటేష్, వినయ్ ,రాకేష్, చింటు రంజిత్, విష్ణు ఆరే సంక్షేమ సంఘం నాయకులు ,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి పిల్లలకు పండ్లు పంపిణీ



**మంథని, ( జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ శివసేన సేవాసమితి అధ్యక్షులు గన్నెవరపు రవి ఆధ్వర్యంలో గురువారం ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శాలపల్లె లోని చత్రపతి శివాజీ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కమాన్ పూర్ లోని అంగన్వాడి పూర్వ ప్రాథమిక పాఠశాలలో పిల్లలకు అరటి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శివసేన సేవా సమితి అధ్యక్షులు గన్నవరపు రవి, ఉపాధ్యక్షులు బిల్లా వెంకటేశ్వర్లు, సుద్దాల కృష్ణమూర్తి, దేవునూరి చంద్రమౌళి, గర్రెపల్లి సత్యం, మానుక ఓదెలు, జమాల్పూర్ శ్యామలాల్, ఏరువా సత్య రామ్, రాసకొండ సమ్మయ్య, తాటికొండ శ్రీను, మట్ట మల్లేష్, పోశాలు, చందు, తాటికొండ హరీష్, మేకల శ్రీనివాస్, కుందారపు మహేష్, కాస రవి, మడ్డి సాయి, తాటికొండ శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచానికి ఆదర్శం అంబేద్కర్

### అన్ని వర్గాలకు గొప్పవరం భారత రాజ్యాంగం

### అంబేద్కర్ ఇంటి సందర్శన నా అదృష్టం

### మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

**మంథని, ( జనంసాక్షి) :** దేశంలోని బడుగు బలహీనవర్గాల అభ్యున్నతి కోసం గొప్పగా ఆలోచన చేసి రాజ్యాంగం అందించిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ప్రపంచానికే ఆదర్శమని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. గురువారం లండన్‌లోని ప్రపంచ మేధావి అంబేద్కర్ ఇంటిని ఆయన సందర్శించారు. ముందుగా ఆయన విగ్రహానికి నివాళులు అర్పించారు. 76ఏండ్ల క్రితం అన్ని వర్గాల కోసం అందించిన భారత రాజ్యాంగం మనకు వరంలాంటిందన్నారు. ఆనాడే భవిష్యత్ తరాల కోసం గొప్పగా ఆలోచన చేసిన గొప్ప మహనీయుడని ఆయన కొనియాడారు. ఎన్ని జన్మలెత్తినా అంబేద్కర్ రుణం తీర్చుకోలేమని ఆయన అన్నారు. అంబేద్కర్ ఇంటిని సందర్శించడం అదృష్టంగా బావిస్తున్నట్లు ఆయన ఈ సందర్భంగా చెప్పారు. నేటి యువత అంబేద్కర్ ఆలోచన విధానాలతో ముందుకు సాగాలని ఈ సందర్బంగా పిలుపునిచ్చారు.



## మంథని చైర్మన్, వైస్ చైర్మన్ లకు ఘన సన్మానం



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా మంథని మున్సిపల్ నూతన చైర్మన్ గా ఎన్నికైన వడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ ముసుకుల సయ్యందర్ రెడ్డి లను మంథని మండలం ధర్మారం కు చెందిన కాంగ్రెస్ నాయకులు పూదరి సర్వేశ్ ఆధ్వర్యంలో గురువారం మంథని లోని క్యాంపు కార్యాలయంలో శాలువాలు కప్పి స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా చైర్మన్ ముస్కుల సురేందర్ రెడ్డి, మంథని సత్యం, కిషన్ జి, తోకల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## చత్రపతి శివాజీ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలి

### చెలిమెల భాను ప్రసాద్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 19 (జనం సాక్షి)** మరాఠా యోధుడు, పరిపాలనదక్షుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ 396వ జయంతిని పురస్కరించుకొని. గురువారం,కామారెడ్డి జిల్లా కేంద్రంలోని డిగ్రీ కాలేజ్ వద్దగల శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించిన బిఆర్ఎస్ పట్టణ యువజన విభాగం అధ్యక్షులు చెలిమెల భాను ప్రసాద్, ఈ సందర్భంగా భాను ప్రసాద్ మాట్లాడుతూ నేటి తరం యువత ఛత్రపతి శివాజీ మహారాజ్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అతని యొక్క అడుగుజాడలో నడవాలని అన్నారు.ఈ కార్యక్రమంలోబిఆర్ఎస్ పట్టణ యువజన విభాగం ఉపాధ్యక్షులు గడికింది చంద్రకాంత్, పట్టణ యూత్ నాయకులు నరేష్, పరశు రాం గౌడ్, బాబా గౌడ్, రాజ్ కుమార్, సాయి, శ్రీను, నవీన్,ఇర్ఫాన్, ఆమీర్,షారుక్, ప్రణయ్ ,తదితరులు పాల్గొన్నారు.

## శివాజీ మహారాజ్ ఇతర మతాలకు వ్యతిరేకం కాదు: అఫ్రోజ్ దస్తగిర్

**పెద్ద కొడప్గల్ ఫిబ్రవరి 19 (జనంసాక్షి):**చత్రపతి శివాజీ మహారాజ్ ఇతర మతాలకు వ్యతిరేకం కాదని మైనారిటీ కమిటీ మండల అధ్యక్షులు అఫ్రోజ్ దస్తగిర్ తెలిపారు. గురువారం పెద్ద కొడప్గల్ మండల కేంద్రంలో నిర్వహించిన చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకకు హాజరై పూలమాల వేశారు. శివాజీ మహారాజ్ మతం ముసుగులో ఉన్న దేశ ద్రోహులకు వ్యతిరేకం అని తెలిపారు. ఛత్రపతి శివాజీ సైన్యంలో మూడో వంతు ముస్లింలే ఉన్నారని, ఉన్నత పదవులలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ ను ప్రతీ ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల వీడ్కోలు సమావేశం



## విద్యార్థులు ఇష్టపడి చదవాలి కష్టపడి కాదు

## కళాశాల ప్రిన్సిపాల్ సంజీవయ్య

**ముత్తారం ఫిబ్రవరి 19(జనంసాక్షి)** ముత్తారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వీడ్కోలు సమావేశంలో మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టపడి చదవాలని కష్టపడి కాదని అన్నారు. చదువుతో ఉత్తమ ప్రతిభ కనబరిస్తే ఉన్నత లక్ష్యాలు చేరుకుంటారని కళాశాల ప్రిన్సిపాల్ సంజీవయ్య అన్నారు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం రోజున ఇంటర్మీడియట్ జూనియర్ విద్యార్థిని విద్యార్థులు సీనియర్ విద్యార్థిని విద్యార్థులకు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ జ్యోతి ప్రజల్వన చేసి వీడ్కోలు సమావేశాన్ని ప్రారంభించారు. వారు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు సెల్ ఫోన్లకు టీవీ లకు వ్యసనాలకు దూరంగా ఉండేటట్టు తల్లిదండ్రులు చూడాలని అన్నారు.ప్రతి ఒక్కరు జీవితంలో రాణించాలంటే విద్యార్థులు భయాన్ని వీడి ముందుకు సాగాలని విద్యార్థులు ముఖ్యంగా ప్రతి చిన్న విషయాన్ని బయందోళనకు గురై అగాయిత్యాలకు పాల్పడవద్దని అన్నారు.ప్రభుత్వ పాఠశాలలో ప్రైవేట్ కళాశాల దీటుగా ప్రభుత్వం విద్యా సంస్థలో మెరుగైన వసతులు కల్పిస్తూ నాణ్యమైన విద్యను ప్రభుత్వం అందిస్తుందని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత విద్యను అభ్యాసించాలని అన్నారు రానున్న వార్షిక పరీక్షలో ప్రతిభ కనబరిచి.జిల్లా స్థాయిలో సత్తా చాటి కళాశాలకు తోపాటు మన తల్లిదండ్రులకు విద్యతోపాటు మంచి పేరు తీసుకురావాలని అన్నారు.ఇటీవల నిర్వహించిన క్రీడలలో గెలుపొందిన విద్యార్థులు విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం కళాశాలలో విద్యార్థులు నృత్యాలతో అలరించారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ జీ ఎల్ ఎన్ రావు,అధ్యాపకులు జంగపెల్లి రాజేశం,బన్సీ లాల్, జయ,రుక్మ,జారుష,చంద్రమౌళి,పూర్ణచందర్,వెంకట రామకృష్ణ,లింగమూర్తి, శ్రీనివాస్,తోపాటు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కుటుంబానికి తోటి స్నేహితుల ఆర్థిక సాయం



**వీణవంక ఫిబ్రవరి 19 (జనం సాక్షి)** వీణవంక ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన స్నేహితుని కుటుంబానికి చిన్ననాటి తోటి స్నేహితులు ఆర్థిక సహాయం అందజేసి అండగా నిలిచారు. 2002-2003 లో వీణవంక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండలంలోని శ్రీరాములపేట గ్రామానికి చెందిన కొల్లూరు రవి పదవ తరగతి చదివాడు.ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. పూర్ఇట్టి విషయం తెలుసుకున్న పూర్వ చిన్ననాటి స్నేహితులు గురువారం రోజున గ్రామానికి వెళ్లి బాధ్యత కుటుంబానికి పరమర్శించి 40500,ఆర్థిక సహాయాన్ని బాధ్యత కుటుంబ సభ్యులకు అందజేసి రానున్న రోజుల్లో కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చిన్ననాటి కలసి చదువుకున్న స్నేహితులు తదితరులు పాల్గొన్నారు.

## 18 సంవత్సరాల లోపు పిల్లలకు బైక్ సెల్ ఫోన్ కి దూరంగా ఉంచాలి



**కథలాపూర్, ఫిబ్రవరి 19(జనం సాక్షి)**కథలాపూర్ మండల ంలోని చింతకుంట గ్రామంలో గురువారం రోజున సర్పంచ్ నాగం భూమయ్య అధ్వర్యంలో ఏ,ఎల్, ఎం,సి మీటింగ్ ఉఅక్షరాభ్యాస్యం నిర్వహించి పిల్లలను ఫోన్ కి దూరంగా ఉంచాలని 18 సంవత్సరాలు నిండని పిల్లలకు బండి ఇవ్వకూడదని చెప్పారు.ఇట్టి కార్యక్రమంలో ఐసీడీస్ సూపెర్వైసర్ స్రవంతి పాల్గొని అంగన్వాడీ ప్రీ స్కూల్ సేవలు అందరూ వినియోగించుకోవాలని చెప్పారు. ప్రధానోపాధ్యాయుడు జగన్ ,స్కూల్ టీచర్ దివ్య , వార్డు సభ్యులు నల్లూరి కిషన్, అంగన్వాడీ టీచర్ యశోద,స్వరూప, తల్లి ,తండ్రులుపిల్లలు పాల్గొన్నారు.

## పెద్ద కొడప్గల్: కాటేపల్లిలో శివాజీ జయంతి వేడుకలు

**పెద్ద కొడప్గల్ ఫిబ్రవరి 19 (జనంసాక్షి):** పెద్ద కొడప్గల్ మండలంలోని కాటేపల్లి గ్రామంలో గురువారం హిందూ సామ్రాట్ చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రధాన వీధుల గుండా చత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటంతో జై శ్రీరామ్, భారత్ మాతకి జై, ఛత్రపతి శివాజీ మహారాజ్ కి జై అంటూ నినాదాలు చేస్తూ శోభయాత్ర తీశారు. అనంతరం హనుమాన్ మందిరం ఆలయం వద్ద సభ ఏర్పాటు చేసి ఛత్రపతి శివాజీ మహారాజ్ గొప్పతనాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు బస్వరాజ్ దేశాయ్, విజయ్ దేశాయ్, శివ కుమార్ పటేల్, గ్రామ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్ రాష్ట్ర స్థాయి పోటీలకు రుద్రంగి విద్యార్థుల ఎంపిక



**రుద్రంగి ఫిబ్రవరి 19 (జనం సాక్షి)**జెడ్పి.హెచ్.ఎస్ రుద్రంగి విద్యార్థులు సీఎం కప్ పోటీల్లో భాగంగా సిరిసిల్లలోని మినీ స్టేడియంలో గత రెండు రోజుల నుండి నిర్వహించిన వాలీబాల్ అథ్లెటిక్స్ పోటీల్లో విజయం సాధించి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. జడ్పీహెచ్ఎస్ రుద్రంగి పాఠశాలలో చదువుతున్న ముగ్గురు విద్యార్థిని విద్యార్థులు రాష్ట్రస్థాయి వాలీబాల్ అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యారు వాలీబాల్ లో పి మనీ విహార్ 9వ తరగతి ఈనెల 20వ తేదీ నుంచి 23వ తేదీ వరకు రాష్ట్రస్థాయి గచ్చిబౌలి హైదరాబాదులో జరిగే వాలీబాల్ పోటీలకు ఎంపికయ్యాడు. అథ్లెటిక్స్ లో బి శ్రీవాణి పదవ తరగతి డిస్కస్ లో మరియు ఎన్ మనీషా పదవ తరగతి లాంగ్ జంప్ లో ఎంపికయ్యారు. వీరు హనుమకొండలో ఈనెల 20వ తేదీ నుండి 23వ తేదీ వరకు జరిగే రాష్ట్రస్థాయి సీఎం కప్ రెండవ ఎడిషన్ పోటీలలో పాల్గొంటున్నారు రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కే సమ్మిరెడ్డి వ్యాయామ ఉపాధ్యాయుడు ఏ హనుమంతు మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అభినందించారు.

## బోరుబావికి భూమి పూజ



**మల్లాపూర్ ఫిబ్రవరి19 (జనంసాక్షి)** మండలంలోని సాతరం గ్రామంలో 1వ,వార్డులో నీటి సమస్య ఉన్నందున గ్రామ సర్పంచ్ పోతవేన్ నారాయణ గౌడ్ మరియు ఒకటో వార్డు సభ్యులు వుడుగుల శేఖర్ కలిసి గురువారం బోరుబావికి భూమిపూజ నిర్వహించారు. రానున్న వేసవికాలం దృశ్య నీటి సమస్య పరిష్కరించడానికి ఈ బోరు బావి వేయడం ఎంతో సంతోషకరమని ఒకటో వార్డు వారు గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బేతి జగన్ రెడ్డి, వార్డు సభ్యులు అచ్చ చిన్న రాజం, కుంభం శేఖర్ యాదవ్, పోతర్ల ప్రవీణ్ మరియు వార్డు వారు పాల్గొన్నారు

## వీణవంకలో ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు



**వీణవంక ఫిబ్రవరి19 (జనం సాక్షి)** వీణవంక మండల కేంద్రంలో గురువారం మరాఠీ మహారాజ్ ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు వీణవంక శ్రీ ఛత్రపతి శివాజీ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు గుర్రం రంజిత్ ఆధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఛత్రపతి శివాజీ చిత్రపటానికి పూలమాళలు వేసి, నివాళులు అర్పించారు.మరాఠీ మహారాజ్ ఛత్రపతి శివాజీ ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకొని, కొనసాగించాలని వారన్నారు.అనంతరం వీణవంక మండల కేంద్రంలోని ఎస్బీఐ బ్యాంక్ నుండి బస్టాండ్ కూడలి వరకు బైక్లతో ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ దాసారపు సరోజన రాజేంద్రప్రసాద్,మాజీ సర్పంచ్ చిన్నాల ఐలయ్య యాదవ్, ఛత్రపతి శివాజీ యూత్ అసోసియేషన్ సభ్యులు మోటం అజయ్,రెడ్డిరాజుల నవీన్,మోటం హరీష్, వైద్య సాయిరాం,వీణవంక శివాలయం కమిటీ చైర్మన్ రామిడి శ్రీనివాస్,బీజేపీ పార్టీ మండల అధ్యక్షుడు నరేష్ గౌడ్,వార్డు సభ్యులు, యువకులు,గ్రామపెద్దలు,తదితరులు పాల్గొన్నారు.

# సుదర్శన్ రెడ్డి సహకారంతో

## పార్టీలకు అతీతంగా బోధన్ పట్టణ అభివృద్ధి

## బోధన్ మున్సిపల్ చైర్మన్ తూము పద్మ




**బోధన్, ఫిబ్రవరి 19 ( జనంసాక్షి ) :** పార్టీలకు అతీతంగా బోధన్ పట్టణ అబివృద్ధి చేస్తానని ఇందుకు ప్రజా ప్రతినిధులు అధికారులు సహకరించాలని బోధన్ మున్సిపల్ చైర్మన్ తూము పద్మ స్పష్టం చేశారు. గురువారం బోధన్ మున్సిపల్ చైర్మన్ గా తూము పద్మ పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ, బోధన్ ఎమ్మెల్యే ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి సహకారంతో పార్టీలకు అతీతంగా బోధన్ పట్టణ అభివృద్ధిని చేపట్టడం జరుగుతుందన్నారు. ఎన్నికల అయిన తర్వాత పార్టీ నాయకులు ఎలాంటి భేషజాలకు వెళ్లకుండా పట్టణ అభివృద్ధి కోసం సహకరించాలని ఆమె కోరారు. ఎన్ని కల సమయంలో ఎన్నికలను ప్రశాంతంగా జరిగే విధంగా సహకరించిన పోలీసు అధికా రులు, మున్సిపల్ అధికారులకు ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మున్ముందు భోజనం పట్టణాన్ని అభివృద్ధి పథంలో నడిపించే విధంగా ప్రతి ఒక్కరూ సహకరించాలని బోధన్ మున్సి పల్ చైర్మన్ తూము పద్మ కోరారు. ఈ కార్యక్రమంలో బోధన్ మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ, వైస్ చైర్మన్ మీర్ ఇలియాస్ అలీ, ఒకటో వార్డు కౌన్సిలర్ వేములపల్లి లక్ష్మి రామ్మూర్తి, మున్సిపల్ డిఈ యోగేష్, ఏఈశ్రీనివాస్, కౌన్సిలర్లు మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు ఉన్నారు.

## జూలపల్లిలో దోమల నివారణ కోసం ఫాగింగ్



మంథని, (జనంసాక్షి) : పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలం జూలపల్లి గ్రామపంచాయతీ పరిధిలో దోమలపై సమరం కోసం జూలపల్లి సర్పంచ్ పోలుదాసరి వనిత సాయికుమార్ ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం ఫాగింగ్ చేయించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గడ్డం రాజమహేందర్, వార్డు సభ్యులు చిట్యాల రాయమల్లు, బొల్లంపల్లి సంతోష్ కుమార్, ఇరుగురాల రాజు, సోప్పరి సంతోష్ కుమార్, బండి శంకర్, సాగర్ల సౌజన్య ఇరుగురాల జీవనజ్యోతి, పులి ప్రవళిక, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్మన్‌ను సన్మానించిన నర్సాపూర్ వాసులు



**బోధన్, ఫిబ్రవరి 19 ( జనంసాక్షి ) :** బోధన్ పట్టణంలోని 4వ వార్డు కౌన్సిలర్ సమీనా మన్నన్ ఆధ్వర్యంలో గురువారం బోధన్ మున్సిపల్ చైర్మన్ తూము పద్మ శరత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ బానోత్ సాయికృష్ణ, కన్నడి ప్రవీణ్, పత్తి అశోక్, మహేష్, మహీబుబ్, జాదవ్ ప్రవీణ్ లు కలసి 4 వ వార్డును అభివృద్ధి పథంలో సహాయ సహకారాలు అందించాలని కోరగా అందుకు చైర్మన్ సానుకూలంగా స్పందించి ఖచ్చితంగా వార్డ్ అభివృద్ధి కి మా వంతు ఉంటుంది అని హామీ ఇవ్వడం జరిగింది.

## చత్రపతి శివాజీ రూపొందించిన బాటలో మతసామరస్యాన్ని కాపాడుకుందాం సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 19 (జనం సాక్షి)సిపిఎం ఆధ్వర్యంలో గురు వారం ఘనంగా బహుజనుల రాజు చత్రపతి శివాజీ జయంతి వేడుకలు నిర్వహించారు. చత్రపతి శివాజీ జయం తి కార్యక్రమాన్ని సిపిఎం ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా కేంద్రంలో నిర్వహిం చడం జరిగింది. దానిలో భాగంగా శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ మాట్లాడుతూ మరాఠా సామ్రాజ్యాన్ని స్థాపించడానికి శివాజీ వీరోచిత పోరాటం చేశాడని, అన్నారు. ఆ పోరాటంలో శివాజీ కూడా కుల వివక్షకు గురయ్యాడని, ఆయన పట్టాభిషేకానికి పీష్వా బ్రాహ్మణులు ముందుకు రాకపోవడంతో కలకత్తా నుండి గంగాభట్ అనే బ్రాహ్మణుని పిలిపించి శివాజీ ఉన్న బరువు గల బంగారం ఇస్తేనే పట్టాభిషేకం చేస్తామని అనడంతో బంగారం ఇచ్చిన కూడా కాలి బొటన వేలుతో తిలకం దిద్ది పట్టాభిషేకం చేశారని గుర్తు చేశారు. శివాజీ పోరాటం రాజ్య స్థాపన లక్ష్యమే కానీ మత రాజ్యాన్ని స్థాపించడం కాదని అన్నారు. బహుజనుల ఆరాధ్య స్ఫూర్తి చత్రపతి శివాజీ మహారాజ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు నాయకులు విట్టల్, ఎస్ఎఫ్ఐ నాయకులు రాహుల్, నితిన్, సాయి, నవీన్, సిద్ధు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చత్రపతి శివాజీ మహారాజ్ జన్మదిన వేడుకలు



జనం సాక్షి రాయికల్ :రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయం తి వేడుకలను రైడర్స్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చారు. గ్రామంలోని యువత, ప్రజలు కలిసి శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన వీరత్వం, పరిపా లనా ప్రతిభను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ... ఛత్రపతి శివాజీ మహారాజ్ దేశ చరిత్రలో గొప్ప యోధుడిగా నిలిచారని పేర్కొన్నారు. మరాఠా సామ్రాజ్య స్థాపకుడైన ఆయన జన్మదినాన్ని గుర్తు చేసుకుంటూ ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 19 న శివాజీ జయంతిని జరుపుకుంటారు. 1630 లో జన్మించిన శివాజీ మహారాజ్ ధైర్యం, నాయకత్వం, స్వరాజ్య భావనతో ప్రజలకు స్ఫూర్తినిచ్చిన నాయకుడిగా గుర్తింపు పొందారు. వేడుకలలో గ్రామ పెద్దలు, యువకులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కోదురుపాక పీహెచ్‌సీపై ఆకస్మిక తనిఖీ

### టీకాల నిల్వలు, శీతలీకరణ ప్రమాణాలపై డీఎంహెచ్‌వో సూచనలు



బోయిన్ పల్లి ఫిబ్రవరి 19 (జనం సాక్షి)రాజన్న సిరిసిల్ల జిల్లా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రజిత బుధవారం బోయినపల్లి మండలం పరిధిలోని కోదురుపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సంద ర్భంగా వ్యాధి నిరోధక టీకాల నిల్వలను సమగ్రంగా పరిశీలించారు. ఐస్ లైన్డ్ రిఫ్రిజిరేటర్‌లో టీకాలను +2 నుంచి +8 డిగ్రీల సెల్సియస్ మధ్య శీతలీకరణలోనే నిల్వ ఉంచాలని సిబ్బందికి స్పష్టమైన సూచనలు ఇచ్చారు. శీతలీకరణ పద్ధతుల్లో ఎలాంటి లోపాలు ఉండకూడదని హెచ్చరించారు. అలాగే రికార్డులను తనిఖీ చేసి, 0–5 సంవత్సరాల లోపు పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలను సకాలంలో వేయాలని ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన ఆరోగ్య పథకాల లక్ష్యాలను పూర్తి స్థాయిలో సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ సంపత్ కుమార్, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ ప్రియాంకతో పాటు వైద్య సిబ్బంది పాల్గొన్నారు. జిల్లాలో టీకాల కార్యక్రమం సమర్థవంతంగా అమలు కావాలని డీఎంహెచ్‌వో డాక్టర్ రజిత పేర్కొన్నారు.

## పద్మపాణి సొసైటి వారి ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు




కథలాపూర్, ఫిబ్రవరి 19(జనం సాక్షి) కథలాపూర్ మండల కేంద్రంలోని తుర్కాశి వాడలో గురువారం రోజున పద్మపాణి పద్మపాని సొసైటీ కరీంన గర్ వారి ఆధ్వర్యంలో మెడికల్ క్యా ంపు నిర్వహించారు. ప్రజలకు హెచ్ఐవి, ఎయిడ్స్ పట్ల అవగాహన కలిగించారు. ఆరోగ్యం,పరిసరాల పరిశుభ్రత గూర్చి వివరించారు. 50 మందికి రక్త నమూనాలు సేకరించి పరీక్షలు జరిపి మందులు అందజేశారు. మెడికల్ క్యాంపులు, ఆరోగ్య అవగాహన కార్యక్రమా లకు ప్రజలు సహకరించాలని గ్రామ సర్పంచ్ న్యావనంది శేఖర్ కోరారు .కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శేఖర్,మండల వైద్యాధికారిని సింధూజ, సీఎచ్ఓ వేణుగోపాల్,పద్మపాణి సొసైటీ సిబ్బంది సుదర్శన్,స్రవంతి,రాణీ,ఉపసర్పంచ్ చేట్ పల్లి ప్రసాద్, లింగారావు, నరేష్, మల్లేష్,వార్డ్ సభ్యులు ఖాజాబీ, ఆరోగ్య సిబ్బంది జాన్ అభిషేక్, శిరీష,దేవమ్మ, సుమలత గ్రామస్తులు పాల్గొన్నారు.

## జై భవాని వీర శివాజీ సేన ఆధ్వర్యంలో ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు



కరీంనగర్ / తిమ్మాపూర్, ఫిబ్రవరి 19 (జనంసాక్షి): తిమ్మాపూర్ మండల జై భవాని వీర శివాజీ సేన ఆధ్వర్యంలో గురువారం రోజున హిందూ హృదయ సామ్రాట్, భరతమాత ముద్దుబిడ్డ చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తిమ్మాపూర్ మండలం అలుగునూర్ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర కాలనీలో గల జెండా గద్దె ప్రాంగణం వద్ద ఈ వేడుకలను చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న శివాజీ సేన నేతలు మాట్లాడుతూ... హైందవ ధర్మ స్థాపన కోసం అవిశ్రాంతంగా పోరాటం చేసిన యోధుడు, హిందుత్వమే నినాదంగా, స్వధర్మమే ప్రధానంగా భారతజాతిలో స్వాభిమానాన్ని నింపిన వీరుడు, భవాని మాత ఆజ్ఞతో భారత జాతిని ముష్కరుల నుండి రక్షించిన ధీరుడు చత్రపతి శివాజీ మహారాజ్ అని కొనియాడారు. చత్రపతి శివరాజ్ మహారాజ్ జయంతి సందర్భంగా హిందూ బంధువులందరికీ శు భాకాంక్షలు తెలిపారు. కార్యక్రమానంతరం తిమ్మాపూర్ మండల జై భవాని వీర శివాజీ సేన, ఫ్రీడమ్ ఫైటర్స్ స్ఫూర్తి స్థల్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా చిందం నరసయ్య, అధ్యక్షులుగా కొత్తూరి శ్రీనివాస్ , ప్రధాన కార్యదర్శిగా కన్నం సాయి కృష్ణ , ఉపాధ్యక్షులుగా కొట్టాల శ్రీనివాస్, కాదర్ల శ్రీనివాస్, కురుకుల స్వామి, కార్యదర్శులుగా చిందం అంజి, జంగపల్లి వినయ్, బుట్టి వెంకటేష్, ఎలుక మురళి , కోశాధికారిగా వంగల మధు, సంయుక్త కార్యదర్శులుగా వకులభరణం శ్రీధర్, దామోదరాచారి, దురిశెట్టి మురళి, నేదునూరప్రదీప్, ప్రచార కార్యదర్శిగా గర్రకుర్తి ప్రదీప్ లతోపాటు ముఖ్య సలహాదారులుగా బొంతల కళ్యాణ్ చంద్ర, దురిశెట్టి సంపత్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా శివాజీ సేన అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు కొత్తూరి శ్రీనివాస్, కన్నం సాయి కృష్ణలు మాట్లాడుతూ... తిమ్మాపూర్ మండలంలోనే ప్రప్రథమంగా ఏర్పాటు చేసిన శివాజీ సేన లో బాధ్యతలు నిర్వర్తించడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. శ్రీ వెంకటేశ్వర కాలనీలోని జెండా గద్దె వద్ద ఆకర్షణీయమైన చత్రపతి శివాజీ విగ్రహాన్ని వీలైనంత తొందరలో ఏర్పాటు చేయడానికి కృషి చేస్తామన్నారు. స్వాతంత్ర సమరయోధుల త్యాగాలు భావితరాలకు గుర్తుండిపోయేలా ఇక్కడి ప్రాంతంలో ఫ్రీడమ్ ఫైటర్స్ స్ఫూర్తి స్థల్ పేరిట మహనీయుల విగ్రహాలను ఇక్కడ ప్రాంతంలో ఏర్పాటు చేస్తామని వారు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర కాలనీ, శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయ కమిటీ అధ్యక్షులు , శివాజీ సేన బాధ్యులు కొత్తూరి పాల్గొన్నారు.

# పొన్నలపల్లె చత్రపతి శివాజీ విగ్రహ ఆవిష్కరణ

### హాజరైన రాష్ట్ర జిల్లా అధ్యక్షులు

### వివిధ గ్రామాల సర్పంచులు హాజరు



గంభీరావుపేట ఫిబ్రవరి 19(జనం సాక్షి):రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం పొన్నాలపల్లి గ్రామంలో నూతనంగా గురువారం రోజు చత్రపతి శివాజీ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో భాగంగా నూతన సర్పంచ్ పొన్నాల మహేష్, మున్నూరు కాపు రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య, జిల్లా అధ్యక్షులు, బొప్పా దేవయ్య, బిజెపి జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి వివిధ గ్రామాల సర్పంచ్ల చేతి మీదగా పూల మాలలు వేసి విగ్రహ ఆవిష్కరించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చత్రపతి శివాజీ మహారాజ్ హిందూ ధర్మాన్ని కాపాడేందుకు జీవితాన్ని అంకితం చేసినటువంటి చత్రపతి శివాజీ మొగల్ సామ్రాజ్యం యొక్క రాజులకు వ్యతిరేకంగా హిందూ ఔన్నత్యాన్ని పెంచే క్రమంలో తన జీవితాన్ని అంకితం చేసినటువంటి వీరుడు సూరుడు చత్రపతి శివాజీ అని ఆయన విగ్రహాన్ని పొన్నాల పల్లెలో ఆవిష్కరించడం చాలా సంతోషంగా ఉందని ధర్మాన్ని రక్షించే ఒక యోధుడు చత్రపతి శివాజీ అని కొనియాడారు, సర్పంచ్ మహేష్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి అందరు సహకారం ఉండాలని పొన్నాలపల్లి చిన్న గ్రామమైన ఐక్యంగా ఉంటామని దీనికి అందరి సహకారం ఉంచాలని కోరారు, ఈ కార్యక్రమంలో జాతీయ రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య, జిల్లా మున్నూరు కాపు అధ్యక్షులు బొప్పా దేవయ్య రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ కూర సురేష్, బిజెపి జిల్లా అధ్యక్షులు, రెడ్డబోయిన గోపి, ఎంపీడీవో రాజేందర్ ఏపీవో అరుణ, మాజీ జెడ్పిటిసి మల్లు గారి నర్సా గౌడ్, మునురు కాపు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రం మల్లయ్య, దమ్మన్నపేట సర్పంచ్ చంద్రశేఖర్ రెడ్డి, ఎల్లారెడ్డిపేట మాజీ మండల అధ్యక్షులు నంది కిషన్,పెద్ది బోనాల మున్నూరు కాపు అధ్యక్షులు తోట శంకర్, వివిధ గ్రామాల ఉప సర్పంచ్లు వార్డ్ మెంబర్లు మండల ప్రజలు బిజెపి మండల అధ్యక్షుడు కోడె రమేష్ మండల నాయకులు పొన్నాలపల్లి గ్రామ ప్రజలు మహిళలు పాల్గొన్నారు

## ఆనంద్ హాస్పిటల్ లో ఉచిత మెగా వైద్య శిబిరం

ఆర్మూర్, ఫిబ్రవరి 19 (జనంసాక్షి):ఆర్మూర్ పట్టణం పెర్కిట్ లోని ఆనంద్ మల్టీ స్పెషల్ హాస్పిటల్ లో డాక్టర్ ల బృందంచే ఉచిత మెగా వైద్య శిబిరం గురువారం నిర్వహించారు. ఈ శిబిరంలో పెద్ద ఎత్తున వివిధ సమస్యలతో వచ్చిన వారికి ఉచితంగా రక్త పరీక్షలు,మందులు ఇచ్చి వైద్యం అందించారు. చిన్నపిల్లల,సంతాన సాఫల్య, ఆర్థో,జనరల్ ఫిజిషియన్ వైద్యులు 24 గంటలు అందుబాటులో ఉంటారని హాస్పిటల్ నిర్వాహకులు చెప్పారు. సుమారు 500 మంది పైగా వివిధ రకాల సమస్యలతో వచ్చిన పేషెంట్లకు ఉచిత వైద్య సేవలు, మం దులు,రక్త పరీక్షలు అందించి ఉచిత వైద్య శిబిరాన్ని విజయవంతం చేశామన్నారు. ఆర్మూర్ పరిసర ప్రాంత ప్రజలు ఆనంద్ హాస్పిటల్లోని మల్టీ స్పెషాలిటీ అత్యవసర సేవలను వినియోగించుకోవాలని తెలిపా రు. మెగా వైద్య శిబిరంలో డాక్టర్లు అరుణ్ రెడ్డి,పూజ రెడ్డి, రహీముద్దీ న్,దీపక్ లతో పాటు ఆనంద్ హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.



### ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేయించుకోవాలని

## మైదంబండ ఏఈఓ హారిక

ముత్తారం ఫిబ్రవరి 19(జనంసాక్షి) పట్టాదారు పాస్ పుస్తకం కలిగిన ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేయి చుకోవాలని వ్యవసాయ విస్తరణాధికారి హారిక తెలిపారు. గురువారం ముత్తారం మండలం హరిపుర గ్రామంలో ఫార్మర్ రిజిస్ట్రేషన్ ( రైతు గుర్తింపు కార్డు ) నమోదు చేయడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఫార్మర్ రిజిస్ట్రీ అనే కార్యక్రమం ద్వారా పట్టాదారు పాస్ పుస్తకం ఉన్నటువంటి ప్రతి ఒక్క రైతుని ఫార్మర్ రిజిస్ట్రీ పోర్టల్ లో నమోదు చేసి ప్రతి రైతుకు 14 అంకెల ఫార్మర్ ఐడిని కేటాయించడం జరుగుతుందన్నారు. ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకున్నటువంటి రైతులకు మాత్రమే కేంద్ర ప్రభుత్వం నుంచి రైతులకు వచ్చేటటువంటి ప్రభుత్వ పథకాలు వర్తించబడుతాయన్నారు. ఈ సందర్భంగా ఏఈఓ హారిక మాట్లాడుతూ ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకొనుటకు రైతులు ఆధార్ కార్డు,ఆధార్ కార్డుకి అనుసంధానించబడినటువంటి (లింక్ అయినా)మొబైల్ ను రైతు స్వయంగా తీసుకొని తీసుకు రావాల్సి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కూస తిరుపతి, వార్డు సభ్యులు ఎజ్జ లత తిరుపతి తోపాటు రైతులు తదితరులు పాల్గొన్నారు



## నూతన మున్సిపల్ చైర్ పర్సన్,వైస్ చైర్‌పర్సన్ లను మర్యాదపూర్వకంగా కలిసిన బూరుగు సంతోష్

### మీ నాయకత్వంలో అభివృద్ధి జరగాలి సంతోష్

**సుల్తానాబాద్,ఫిబ్రవరి 19(జనంసాక్షి) :**
నూతన మున్సిపల్ చైర్ పర్సన్ బిరుదు రాధాకృష్ణ, వైస్ చైర్ పర్సన్ అంతటి పుష్పలత నాయకత్వంలో మున్సిపల్ మరింత అభివృద్ధి జరగాలని ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాల జిల్లా కార్యదర్శి బూర్గు సంతోష్ కోరారు. గురువారం నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్ పర్సన్ బిరుదు రాధాకృష్ణ, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ అంతటి పుష్పలతలను తమ నివాసాలలో మర్యాదపూర్వకంగా కలిసి బొకే అందజేసి అభినందనలు తెలిపిన అనంతరం శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా బూర్గు సంతోష్ మాట్లాడుతూ సీనియర్ నేతలుగా ఎన్నికైన మీ నాయకత్వం సుల్తానాబాద్ మున్సిపల్ అభివృద్ధికి బాటలు వేయాలని ఆకాంక్షించారు. ఆయన వెంట సహకార సంఘ సిబ్బంది ఆరేపల్లి రాజు, పొన్నాల శ్యామ్ సుందర్, సల్కం నాగరాజు, ఆలేటి కుమార్ తదితరులు ఉన్నారు.

## రెండవ వార్డులో సీసీ రోడ్డు పనులను పర్యవేక్షించిన కౌన్సిలర్ గాజుల రాజమల్లు!!



**సుల్తానాబాద్,ఫిబ్రవరి 19(జనంసాక్షి) :**
సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని, రెండవ వార్డ్ గుడిమిట్ట పల్లిలో రాజీవ్ రహదారి నుండి గెల్లుశ్రీను ఇంటి వరకు నూతనంగా నిర్మాణం చేస్తున్న సిసి రోడ్లను గురువారం రెండవ వార్డు కౌన్సిలర్ గాజుల రాజమల్లు ప్రారంభించి, పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు. నాణ్యతతో కూడిన నిర్మాణం జరగాలని కాంట్రాక్టర్కు గాజుల రాజమల్లు సూచించారు.

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నూతనంగా ల్యాబ్ టెక్నీషియన్ ఉద్యోగం పొందిన వారికి శిక్షణ కార్యక్రమం

### డాక్టర్ కే ప్రమోద్ కుమార్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి

**పెద్దపల్లి,ఫిబ్రవరి 19(జనంసాక్షి) :**
జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం పెద్దపల్లి జిల్లా అధికారుల కార్యాలయ సముదాయ భవనము లోని (ఐడిఓసి) మినీ సమావేశం మందిరంలో ఆరోగ్య శాఖ లో కొత్తగా ల్యాబ్ టెక్నీషియన్ ఉద్యోగం పొందిన వారికి ఇండక్షన్ శిక్షణ నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో వివిధ జాతీయ ఆరోగ్య కార్యక్రమాలకు సంబంధించిన డయాగ్నొసిస్ పరీక్షలను నిర్వాహించే విధానం, రికార్డ్స్ నిర్వహణ, నాణ్యతా యుత రిపోర్టులు పొందే లాగా రక్త పరీక్షలు నిర్వహించే విధానం, రక్త నమూనాలను సరిగా సేకరించడం మరియు వాటిని సరైన విధంగా తెలంగాణ డయాగ్నొస్టిక్ కేంద్రం కు పంపించే విధానం గురించే శిక్షణ అందించారు. శిక్షణలో ముఖ్యంగా ల్యాబ్ టెక్నీషియన్‌లు,రికార్డ్స్ మెయింటెనెన్స్, రక్త నమూనాల సేకరణ తదితర అంశాలలో నైపుణ్యాలు పెంపొందించడానికి గైడ్ చేయడమైంది. అలాగే,డాక్టర్ కె.ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ ల్యాబ్ టెక్నీషియన్‌లు పౌరుల ఆరోగ్య భద్రతకు కీలక పాత్ర పోషిస్తారని, వారి నైపుణ్యాలు క్వాలిటీ రిపోర్టుల ప్రాప్తికి దోహదం చేయ వలసిన అవసరం ఉందని వివరించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారితో పాటు, ప్రోగ్రాం అధికారి డాక్టర్



బి. రాజమౌళి, డాక్టర్ బి. కిరణ్ కుమార్, ఉమా మహేశ్వర్ ఇంచార్జ్ ఏ ఎం ఓ, సీనియర్ ల్యాబ్ టెక్నీషియన్ శ్రీనివాస్ మరియు ఇతర ల్యాబ్ టెక్నీషియన్లు పాల్గొన్నారు.



## మున్సిపల్ చైర్ పర్సన్ , వైస్ చైర్ పర్సన్ లను ఘనంగా సన్మానించిన శివాజీ రైతు గోనె రెడ్డి సంఘం రాయికల్ కార్యవర్గం

**జనంసాక్షి రాయికల్ :**
నూతనంగా ఎన్నికైన రాయికల్ పట్టణ మున్సిపల్ చైర్పర్సన్ కటకం రవీందర్ ని వైస్ చైర్పర్సన్ తురగ సౌజన్యబి శ్రీధర్ రెడ్డి, మూడో వార్డు కౌన్సిలర్ రాకేష్ ను శివాజీ రైతు గోనె రెడ్డి సంఘం రాయికల్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్ కటకం రవీందర్ మాట్లాడుతూ... రాయికల్ పట్టణ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ రాయికల్ పట్టణ అభివృద్ధికి అందరి సూచనలు సలహాలు మేరకు కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు కుంభాల శ్రీనివాస్ రెడ్డి ,ప్రధాన కార్యదర్శి జిల్లాల పెద్ద మల్లారెడ్డి ,కోశాధికారి కడపటి రాజేందర్రెడ్డి ,కార్యవర్గ సభ్యులు జిల్లాల రాజారెడ్డి, దమ్మ గంగారెడ్డిడ సంఘమిత్ర యూత్ అధ్యక్షుడు జిల్లాల సుధాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి జిల్లాల సూర్యం రెడ్డి, కోశాధికారి పాలడుగు అనిల్ రెడ్డి , మాజీ సర్పంచ్ ఎద్దండి భూమారెడ్డి, కేడీసీసీ మాజీ మెంబర్ పడిగల రవీందర్ రెడ్డి ఎద్దండిలింగారెడ్డి బోడగం మోహన్ రెడ్డి మరియు సంఘ సభ్యులు పాల్గొన్నారు.



## శ్రీ గంగా మాత శివపార్వతుల కళ్యాణ మహోత్సవం

**జనం సాక్షి రాయికల్ :**
రాయికల్ పట్టణంలోని మత్స్య పారిశ్రామిక సహకార సంఘం రాయికల్ చెర్ల కొండాపూర్ ఆధ్వర్యంలో ఘనంగా శ్రీ గంగా మాత శివ పార్వతుల కళ్యాణం మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు,ఆలయ నుండి విగ్రహాల మంగళ వాయిద్యాలతో కళ్యాణ మండపంలోకీ తీసుకవచ్చి,వేదికపై అలంకరించి బ్రహ్మణోత్తముల వేద మంత్రాల సాక్షిగా భక్తుల కోలాహలం మధ్య కళ్యాణం ఘనంగా నిర్వహించారు,అనంతరం అన్నదానంలో వేలాది భక్తులు స్వామి వారి అన్నప్రసాదాలు స్వీకరించారు మున్సిపల్ చేర్మన్ కట్కనీ రవింధర్ ,వైస్ ఛైర్మన్ తురగ సౌజన్య శ్రీధర్ రెడ్డి లు అమ్మవారి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ దేవుని నారాయణ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు తోపారపు రవింధర్,పల్లి కొండ పోచయ్య ఉట్నూరి రమేష్ ,కల్లేడ రంజిత్ ,చిట్యాల సురేష్ కౌన్సిలర్ లు కల్లెడ ధర్మపురి ,కునారపు మానస ,తోపరపు ప్రాశాంతి ,మేముల మౌనిక రాకేష్ నాయక్ పుర్రె శ్రీధర్ , పల్లి కొండ గంగాధర్, భూమేష్ ఆశన్న,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# సుల్తానాబాద్ లో ఘనంగా 396వ చత్రపతి శివాజీ జయంతి వేడుకలు

**సుల్తానాబాద్,ఫిబ్రవరి 19(జనంసాక్షి) :**
సుల్తానాబాద్ మున్సిపాలిటీలో పూసాల రోడ్(చత్రపతి శివాజీ చౌరస్తా) వద్ద, ఛత్రపతి శివాజీ యువసేన అధ్యక్షులు ఎనగందుల సతీష్ కుమార్ ఆధ్వర్యంలో, బీజేపీ అధ్యక్షులు కూకట్ల నాగరాజు అధ్యక్షతన చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శివాజీ చిత్రపటానికి పూలమాల వేసి స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి అశోక్ రావు ముఖ్య అతిథిగా హాజరై పాల్గొన్నారు. ఈ సందర్భంగా కడారి అశోక్ రావు మాట్లాడుతూ,ఛత్రపతి శివాజీ మహారాజ్(1630–1680 17వ శతాబ్దంలో పశ్చిమ భారతదేశంలో మొఘల్, బీజాపూర్ నిరంకుశ పాలనను ఎదిరించి సువిశాల మరాఠా సామ్రాజ్యాన్ని స్థాపించిన గొప్ప యోధుడు, హిందూ చక్రవర్తి. ఫిబ్రవరి 19, 1630న శివనేరి కోటలో జన్మించిన ఆయన, గెరిల్లా యుద్ధ తంత్రాలతో అత్యంత బలమైన శత్రువులను ఓడించి, ప్రజల పక్షాన నిలిచిన ధర్మపాలకుడిగా చరిత్రలో నిలిచిపోయారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ పూణేలోని శివనేరి కోటలో షాహాజీ భోంస్లే, జిజాబాయి దంపతులకు జన్మించారు. తల్లి జిజాబాయి చిన్నతనం నుంచే ఆయనలో వీరత్వం, ధర్మం, దైవభక్తిని నూరిపోశారు. మరాఠా సామ్రాజ్య కేవలం 17 ఏళ్ళ వయసులో తోర్నా కోటను స్వాధీనం చేసుకుని తన విజయయాత్రను ప్రారంభించారు. కొండన, రాజ్ ఘడ్ వంటి అనేక కోటలను గెలుచుకుని స్వరాజ్యాన్ని ఏర్పాటు చేశారు. గెరిల్లా యుద్ధ తంత్రం(గనిమి కావా) ఉపయోగించడంలో శివాజీ నిపుణులు. మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు సైన్యాలను ఆయన చాకచక్యంగా ఎదుర్కొన్నారు. బీజాపూర్ సర్దార్ అఫ్జల్ ఖాన్‌ను వధించడం,షాయిస్తా ఖాన్‌పై దాడి,ఆగ్రా నుండి చాకచక్యంగా తప్పించుకోవడం ఆయన ధైర్యసాహసాలకు నిదర్శనం. 1674లో రాయగఢ్ కోటలో శివాజీ పట్టాభిషేకం చేసుకుని "ఛత్రపతి"గా రాజ్యాధికారం చేపట్టారు. శివాజీ పరిపాలనలో అష్టప్రధాన మండలి (ఎనిమిది మంది మంత్రులు)కీలక పాత్ర పోషించారు. స్త్రీల పట్ల అత్యంత గౌరవం, పరమత సహనం, తన సైన్యంలో ఇతర మతస్తులకు కూడా ఉన్నత స్థానాలు కల్పించడం ఆయన వ్యక్తిత్వంలోని ప్రత్యేకతలు. మూడు వారాల పాటు జ్వరంతో బాధపడి, ఏప్రిల్ 3,1680న రాయగఢ్ కోటలో మరణించారు. ఛత్రపతి శివాజీ



మహారాజ్ కేవలం ఒక రాజు మాత్రమే కాదు,ఆదర్శ నాయకుడు, ప్రజా సంక్షేమాన్ని కాంక్షించిన ధర్మమూర్తి. ఛత్రపతి శివాజీ కొన్నాళ్ళకు 50,000 బలగంతో దక్షిణ రాష్ట్రాల దండయాత్రచేసి వెల్లూరు, గింగీలను సొంతం చేసుకున్నాడు. 27 ఏళ్ళపాటు యుద్ధాలలో గడిపి హిందూ రాజులకు ఆదర్శంగా నిలిచారు. ఛత్రపతి శివాజీ భారతదేశాన్ని మొఘలుల బారి నుండి విముక్తి చేసి, మరాఠా సామ్రాజ్యానికి పునాది వేశాడు. మొఘలులకు వ్యతిరేకంగా యుద్ధానికి దిగిన శివాజీ శౌర్య పరాక్రమానికి నిదర్శనం. ఈ కార్యక్రమములో మాజీ మండల అధ్యక్షులు కొమ్ము తిరుపతి యాదవ్, జిల్లా కోశాధికారి కామని రాజేంద్రప్రసాద్,మాజీ సర్పంచ్ లంక శంకర్,కందునూరి కుమార్, ఎల్లంకి రాజు,ఎబివిపి జిల్లా కన్వీనర్ రాసూరి ప్రవీణ్, గజభింకర్ పవన్,బుసారపు సంపత్,చిట్టవేని సదయ్య, శేఖర్ మాస్టర్,భాగ్యలక్ష్మీ, మాటూరి లత, ఇనుగాల శ్రీనివాస్, ఆగండ్ల శంకర్, ఆగండ్ల రాజు, ఆగండ్ల గట్టయ్య, రవిచంద్ర, పిట్టల వెంకటేష్, సాయి కిరణ్ , మహేష్ పటేల్, వేముల శ్రీనివాస్, మెండ శంకరయ్య, అరవింద్ రెడ్డి, వంశీ, వినయ్, నల్ల సంపత్, మేకల శ్రీనివాస్, శ్రీగిరి సుధాకర్, ఎల్ల మల్లేశం,నార్ల శ్రీనివాస్, పోచంపల్లి ఈశ్వర్, కిరణ్,గౌసుగుల రవి,సతీష్ శ్రీవాణి, లింగయ్య, నారాయణ,తదితరులు అధిక సంఖ్యలో హిందూ బాంధవులు పాల్గొన్నారు.

# ప్రజా సేవకై ' అయ్యప్ప ఫౌండేషన్ '

- విద్య,వైద్య సేవతో సహాయ సహకారాలు..
- అయ్యప్ప పేరుతో పెన వేసిన బంధం..
- మీడియాతో మాట్లాడిన ఫౌండేషన్ చైర్మన్ అయ్యప్ప శ్రీనివాస్..




**ఆర్మూర్,ఫిబ్రవరి19(జనంసాక్షి):** పేద,మధ్యతరగతి ప్రజలకు విద్య, వైద్య సేవల సహాయ సహకారాలు అందించడమే అయ్యప్ప ఫౌండేషన్ లక్ష్యమని ఫౌండేషన్ చైర్మన్,సిద్దుల గుట్ట అయ్యప్ప ఆలయ నిర్మాణ కర్త అయ్యప్ప శ్రీనివాస్ అన్నారు. ఆర్మూర్ పట్టణంలోని మహాలక్ష్మి కమ్యూనిటీ హాల్ లో గురువారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. మానవసేవే మాధవ సేవగా భావించి ప్రజలకు మరింత చేరువ అయ్యేందుకే అయ్యప్ప ఫౌండేషన్‌ను ప్రారంభించామన్నారు. పేదరికం లో ఉండి ఉన్నత విద్య చదవడంలో ఇబ్బందులు ఎదురైనా,హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం అవసరాలకు ఫౌండేషన్ ద్వారా సహాయ సహకారాలు అందుతాయని చెప్పారు. ఆర్మూర్ నియోజకవర్గంలోని ప్రజలకు ఉపయోగపడేలా శవపేటిక ఫ్రీజర్లు,శవ రథయాత్ర,ఎండాకాలంలో కొన్ని ప్రాంతాల్లో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా వాటర్ ట్యాంక్ తో మంచినీరు అందిస్తామని ప్రకటించారు.రాజకీయంగా మా కుటుంబం నుండి వార్డు కౌన్సిలర్ గా గెలిచి ప్రజలకు సేవలు అందించామన్నారు. అదే విధంగా 11 నెలల కాలం ఆర్మూర్ మున్సిపాలిటీలో ఎలాంటి అవినీతికి తావు లేకుండా ప్రజల మన్ననలు పొంది మున్సిపల్ చైర్మన్ గా పాలన అందించామన్నారు. చిన్ననాటి మిత్రులు, గురువులు, కుల బాంధవుల సహకారం తో అయ్యప్ప ఫౌండేషన్ పేరు సార్ధకమయ్యేలా ముందుకు సాగుతామన్నారు.ఈ కార్యక్రమంలో చేపూరు గణేష్, జనరల్ సెక్రటరీ తిమ్మన్న గారి శ్రీనివాస్ రెడ్డి, జాయింట్ సెక్రెటరీ లగిశెట్టి శ్రీనివాస్,ట్రెజరర్ వన్నెల్ దేవి లావణ్య,మెంబర్లు,ముఖ్య సలహాదారులు పాల్గొన్నారు.

**అయ్యప్ప పేరుతో పెన వేసిన బంధం..**

గత 25 సంవత్సరాలుగా దైవం అయ్యప్ప స్వామి మాల ధరించి వృద్ధిలోకి వచ్చిన వన్నెల దేవి శ్రీనివాస్ తన పేరును అయ్యప్ప శ్రీనివాస్ గా నామకరణం చేసుకున్నారు.అయ్యప్ప పేరును ఇంటిపేరుగా మార్చుకున్న శ్రీనివాస్ సిద్దుల గుట్టమీద అయ్యప్ప ఆలయ నిర్మాణ కర్తగా వ్యవహరించి అయ్యప్ప మందిర నిర్మాణం పూర్తి చేశారు.ప్రతి సంవత్సరం అయ్యప్ప భక్తులకు అన్నదానం చేస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు.అయ్యప్ప పూజ మందిర అర్చకులకు జీతభత్యాలు కూడా తానే అందిస్తున్నాడు.పట్టణంలోని కుక్కల గుట్టలో ఇటీవల నిర్మించిన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి తన వంతు చందాగా రూ.5 లక్షలు అందించి దైవం పై భక్తిని మరోసారి చాటారు. మాధవ సేవలో తరిస్తూ, మానవసేవ ఫౌండేషన్ ద్వారా చేయాలనుకుంటున్నా అయ్యప్ప శ్రీనివాస్ కు వారి గురువులు, కుల బంధువులు ఆశీర్వాదం అందించారు.

## జర్నలిస్టులకు మీడియా అక్రిడిటేషన్ కార్డుల జారీ,ప్రత్యేక కమీషనర్ సి.హెచ్. ప్రియాంక



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 19 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ జీవో ఎంఎస్ నం. 252 ప్రకారం రాష్ట్రంలోని అర్హులైన వారికీ అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయనున్నట్లు తెలంగాణ రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ సి.హెచ్. ప్రియాంక తెలిపారు.ఈ నెల 9 నుండి ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్, ఫ్రీలాన్స్ మరియు అనుభవజ్ఞులైన జర్నలిస్టులు ప్రత్యేక పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని ఆమె తెలియజేశారు. దరఖాస్తు మరియు జారీ ప్రక్రియ రోలింగ్ ప్రాతిపదికన కొనసాగుతుంది. దరఖాస్తు చేసుకునేటప్పుడు ఏవైనా సాంకేతిక సమస్యలు ఎదురైతే, దరఖాస్తుదారులు కార్యాలయ వేళల్లో ఉదయం 10:30 నుండి సాయంత్రం 5:00 వరకు 9154170881 నంబర్‌లో మీడియా రిలేషన్స్ వింగ్‌ను సంప్రదించవచ్చని కమిషనర్ తెలిపారు.

## ప్రైవేట్ బ్యాంకు పాఠశాలను సీజ్ చేయడం సరికాదు



**ఆర్మూర్,ఫిబ్రవరి 19 (జనంసాక్షి):** ప్రైవేట్ బ్యాంకు ఎందరికో విద్యను అందించిన సెయింట్ పాల్స్ పాఠశాలను సీజ్ చేసే దుశ్చర్యకు పాల్పడం సరికాదని యువజన నాయకుడు మల్యాల నర్సారెడ్డి ఖండించారు.తప్పుడు ఆధారాలతో వారి గౌరవానికి భంగం కలిగించేలా చేయడం తప్పు పద్ధతి అని దుయ్యబట్టారు. ఇలాంటి చర్యలతో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులకే కాకుండా విద్యార్థుల భవిష్యత్తు ముడిపడి ఉంటుందని చెప్పారు. ఆర్మూర్ ప్రాంతంలో ప్రశాంతంగా కొనసాగుతున్న పాఠశాలపై ఇలాంటి దాడులు చేస్తే చర్యలు ఊహించలేని విధంగా ఉంటాయని హెచ్చరించారు.ఎందరో పేదలకు ఉచిత విద్య అందించి సెయింట్ పాల్ స్కూల్ ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దుతుందన్నారు.



## పాఠశాలలో బాల బాలికలకు గంజాయి ఆరోగ్య పరిశుభ్రత అవగాహన సదస్సు..

**గంభీరావుపేట ఫిబ్రవరి 19(జనంసాక్షి);** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని నర్మాల రెసిడెన్షియల్ స్కూల్ దమ్మన్నపేట మోడల్ స్కూల్ లో ఎన్ఎస్ఎస్ క్యాంపు సందర్భంగా ప్రముఖ మానసిక వ్యాధి నిపుణులు డాక్టర్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో బాల బాలికలకు ఆరోగ్యం పరిశుభ్రత మరియు ప్రాథమిక చికిత్స కొరకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. అలాగే ఎక్సైజ్ ఎస్సై సంతోష్ కుమార్ వారి ఆధ్వర్యంలో మత్తు పదార్థాలు డ్రగ్స్ గంజాయి తీసుకొని విద్యార్థులు బానిసలు కాకూడదని అలాంటివారికి దూరంగా ఉండాలని అందరికీ సూచించారు. ఈ కార్యక్రమంలో సి హెచ్ ఓ రమేష్ మరియు వైద్య సిబ్బంది మరియు వివిధ కళాశాలల ప్రిన్సిపాల్ లెక్చరర్లు పాల్గొన్నారు.

## నేటి నుండి బ్రహ్మోత్సవాలు



**జనం సాక్షి రాయికల్ :** మండలంలోని భూపతిపూర్ గ్రామ నక్కలగుట్ట శ్రీ లక్ష్మి నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరిపించుటకు గ్రామ పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో ఏర్పాట్లు పూర్తయినట్లు అర్చకులు వెంకట కృష్ణ తెలిపారు. వీరు మాట్లాడుతూ 20వ తేదీ శుక్రవారం నుండి 22వ తేదీ ఆదివారం వరకు బ్రహ్మోత్సవాలు జరుగుతాయని శనివారం 21వ తేదీ శనివారం రోజున సంతానం కాదలచిన దంపతులకు గరుడ ప్రసాద వితరణ కార్యక్రమం ఉంటుందని తెలియజేశారు. నిర్వాహకులు మాట్లాడుతూ 22వ తేదీ ఆదివారం రోజున శ్రీ లక్ష్మి నరసింహస్వామి కళ్యాణ మహోత్సవ కార్యక్రమం, మహా అన్నదాన కార్యక్రమం రథోత్సవ కార్యక్రమం ఉంటాయని ఈ కార్యక్రమాలకి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి కృపకి పాత్రులు కాగలరని నిర్వాహకులు కోరారు.

## అంగన్వాడి కేంద్రాలను పరిశీలించిన నూతన పాలకవర్గం..



**గంభీరావుపేట ఫిబ్రవరి 19 (జనంసాక్షి)** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం లోని ఏజీ టు బిజీ ఆవరణలో ఉన్న 1,2అంగన్వాడి సెంటర్ లను నూతన సర్పంచ్ మల్లు గారి పద్మ 13,15,16వార్డ్ మెంబర్లు గురువారం రోజు పిల్లలకు గర్భిణీ స్త్రీలకు నాణ్యత మైన పౌష్టికాహారం అందిస్తున్నారా లేదని పరిశీలించారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ మల్లు గారి పద్మతో పాటు వార్డ్ మెంబర్లు సూపర్వైజర్ వనిత టీచర్లు, ప్రశాంతి, సౌజన్య బాలింతలు తల్లిదండ్రులుపాల్గొన్నారు.

### గ్రామంలో నిర్వహించే వైద్య శిబిరాలను

## ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి..

### వైద్య శిబిరంలో 220మందికి వైద్యపరీక్షలు..

**చిగురుమామిడి ఫిబ్రవరి 19 (జనంసాక్షి)** గ్రామాల్లో నిర్వహించే ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకొని,అన్ని పరీక్షలు చేయించుకోవాలని సర్పంచ్ జంగా శిరీష వెంకటరమణారెడ్డి తెలిపారు.గురువారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరిలోని ప్రభుత్వ ప్రాథమికో ఉన్నత పాఠశాలలో ఉచిత వైద్య శిబిరంను సర్పంచ్ జంగా శిరీష వెంకటరమణారెడ్డిలు ప్రారంభించారు.ఈ శిబిరానికి జనరల్ మెడిసిన్ కంటి,స్త్రీల,జనరల్ సర్జన్,చిన్నపిల్లల డాక్టర్,కన్ను,చెవు,ముక్కు,గొంతు,,ఎముకల డాక్టర్,పళ్ళ డాక్టర్,రక్త పరిక్షలు,గుండెకు సంబంధించిన ఈసీజికి చిన్న పరీక్షలు నిర్వహించినట్లు చెప్పారు.ఈ శిబిరంలో దాదాపు 220మంది పాల్గొని వివిధ రకాల పరీక్షలు చేయించుకున్నట్లు మండల వైద్యాధికారి సందీప్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ నిహారిక,ఉపసర్పంచ్ మేడబోయిన రాజు,ఏఎన్ఎం నిర్మల జ్యోతి,గ్రామకార్యదర్శి గొల్లేని సంపత్,ఆశలు, తదితరులు పాల్గొన్నారు.



## చైర్మన్ ను సన్మానించిన వైస్ చైర్మన్, ఎంఐఎం కౌన్సిలర్లు

**బోధన్, ఫిబ్రవరి 19 ( జనంసాక్షి ) :** బోధన్ మున్సిపల్ చైర్మన్ తూము పద్మను గురువారం మున్సిపల్ వైస్ చైర్మన్ మీర్ ఇలియాస్ అలీతో పాటు ఎంఐఎం కౌన్సిలర్లు సన్మానించారు. పదవి బాధ్యతలు చేపట్టిన మున్సిపల్ చైర్మన్ తూము పద్మను వైస్ చైర్మన్ మీర్ ఇలియాస్ అలీ, ఎంఐఎం కౌన్సిలర్లు అలీముద్దీన్ రజా, వలీఉద్దీన్, సమీర్, రఫీక్ తదితరులు ఉన్నారు.



## నూతన సర్పంచి వాటర్ ట్యాంక్‌లు శుద్ధి



**కథలాపూర్, ఫిబ్రవరి 19 (జనంసాక్షి)** కథలాపూర్ మండలంలోని భూషణరావుపేట గ్రామంలో పురాతన నీళ్ల ట్యాంక్ కడిగిపియ్యడం జరిగింది గత 2 సంవత్సరం ల నుండి పాలకవర్గం లేక ట్యాంక్ లు కాల్సుతం తో ప్రజలు ఆ వాటర్ త్రాగే వాళ్ళకి ఇబ్బంది కాకూడదు అని నూతన బాధ్యతలు తీసుకున్న మహేందర్ ప్రజా సమస్యలకి నేనున్నా అని ముందుకు వస్తు ప్రజా సేవకి ముందుంట అని తెలియజేసారు.